RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 02 జూలై 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:29

# మరోసారి చరిత్ర సృష్టించిన



## ఉస్మానియా జనరల్ హాస్పిటల్ డాక్టర్లు



## అభినందనలు తెలిపిన రేవంత్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ



దేశంలోనే తొలిసారిగా ఒకేసారి, ఒకే పేషెంట్‌కు 5 అవయవాలను విజయవంతంగా (మల్టీ-విసెరల్) ట్రాన్స్‌ప్లాంట్ చేశారు.

కడుపు , డ్యూడినమ్ ప్యాంక్రియాస్ , చిన్నపేగు , పెద్దపేగు అవయవాలను ఒకేసారి మార్పిడి చేశారు.

అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్స 36 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది.

సిరిసిల్లకు చెందిన 30 ఏళ్ల యువ ఇంజినీర్‌కు ఈ అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.

ఉస్మానియా వైద్య బృందం సాధించిన ఈ చారిత్రాత్మక విజయంపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

దేశంలోనే తొలిసారిగా ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగ ప్రతిష్ఠను మరింత పెంచిందని మంత్రి పేర్కొన్నారు.

ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేసిన వైద్యులు, అనస్థీషియా, నర్సింగ్, క్రిటికల్ కేర్, ఇతర సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ హాస్పిటళ్లలో అత్యాధునిక, ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయనడానికి ఉస్మానియా వైద్యుల ఘనత నిదర్శనమని మంత్రి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యున్నత వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తోందని మంత్రి పేర్కొన్నారు.

ఏకబిగిన 36 గంటలపాటు శ్రమించి పేషంట్‌కు ఒకేసారి అయిదు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్యులు, ఇతర సిబ్బందికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

సిరిసిల్లకు చెందిన 30 ఏళ్ల యువ ఇంజనీర్‌కు జీర్ణాశయం, డ్యూడెనమ్, ప్యాంక్రియాస్, చిన్నపేగు, పెద్దపేగు అవయవాలను ఒకేసారి మార్పిడి చేసి దేశంలోనే అరుదైన రికార్డును సాధించారని పేర్కొన్నారు.

జాతీయ వైద్యుల దినోత్సవం రోజున ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వైద్య బృందం ఈ విజయాన్ని సాధించి వైద్య వృత్తికి మరింత ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

## రాష్ట్ర ఆదాయ సమీకరణపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

### ప్రభుత్వానికి ఆదాయం పెంపుపై అధికారులతో సమావేశం

### ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందేనన్న సీఎం రేవంత్



హైద్రాబాద్ జులై 1: రాష్ట్ర ఆదాయ సమీకరణపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బడ్జెట్?కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయం పెరగాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్?ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్?శాఖ, మైనింగ్?శాఖల్లో లీకులు లేకుండా చూడాలని సూచించారు. ఆదాయ సమీకరణ కోసం చేజింగ్ సెల్?ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐతో లబ్ధిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేయాలని సూచించారు.

ప్రాజెక్టుల భూసేకరణకు తొలి ప్రాధాన్యత

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేలా బడ్జెట్?ను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టుల భూసేకరణకు మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. బడ్జెట్ ఊహాజనితంగా కాకుండా వాస్తవికంగా రూపొందించుకోవాలన్నారు. వివిధశాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందేనని ఆదేశించారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎక్సైజ్?శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్? జాజు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఇంటిగ్రేట్ చేయాలి

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



హైదరాబాద్ మహా నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనలాగ్, మెగా ఇంజనీరింగ్ సంస్థలకు సూచించారు.

అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్ , మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి తో సమావేశమయ్యారు.

ఈ రెండు సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో దేశంలో అమలు చేయనున్న ఫిజికల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థపై సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వాతావరణ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికతతో అనుసంధానం చేయాలని చెప్పారు.

మిగతా 2లో

# ధరణి, భూ భారతి పోర్టల్ లలో అక్రమాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు

### బాధ్యుల గుర్తింపు, కఠిన చర్యలు, నివారణ చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

ధరణి, భూ భారతి పోర్టళ్లలో వెలుగులోకి వచ్చిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ తెలిపారు. ఈ అంశంపై బుధవారం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

ధరణి పోర్టల్‌పై కొనసాగుతున్న ఫోరెన్సిక్ ఆడిట్ పురోగతిపై జరిగిన సమీక్షలో కొన్ని ఆందోళనకర అంశాలు మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు లోకేష్ కుమార్ తెలిపారు. ధరణి పోర్టల్ సిస్టమ్ నిర్మాణంలో సహజసిద్ధమైన భద్రతా లోపాలు ఉన్నాయని, వాటిని కొందరు అక్రమ శక్తులు దుర్వినియోగం చేసి కొన్ని మాడ్యూళ్ల ద్వారా అనధికారిక ఎంట్రీలు చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు.

అలాగే National Informatics Centrవ రూపొందించిన భూ భారతి పోర్టల్ కూడా ధరణి ఆధారిత సాంకేతిక నిర్మాణాన్ని అనుసరించడం వల్ల అదే తరహా లోపాలకు గురయ్యే అవకాశం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆనాడు ధరణి పోర్టల్ ద్వారా మాడ్యూల్స్ రూపొందించిన వ్యక్తులే దీని వెనుక ఉన్నట్లుగా ప్రభుత్వం అనుమానిస్తుంది.

ఈ నేపథ్యంలో బాధ్యులను గుర్తించడం, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ప్రారంభించడం, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు సూచించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని వెల్లడించారు.

ఈ కమిటీలో సభ్యులుగా:

మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్ -- కలెక్టర్, మేడ్చల్-మల్కాజిగిరి

ప్రతీక్ జైన్ (ప్రతీక్ జైన్), ఐఏఎస్ -- కలెక్టర్, సంగారెడ్డి

అనుదీప్ దురిశెట్టి, ఐఏఎస్ -- సంయుక్త కార్యదర్శి, ఐటీ ఢ కమ్యూనికేషన్స్ శాఖ

హర్ష వర్ధన్, ఐపీఎస్ -- తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

అపూర్వ్ చౌహాన్, ఐఏఎస్ -- ప్రాజెక్ట్ డైరెక్టర్, సీఎంఆర్ఓ

మంద మకరంద్, ఐఏఎస్ -- ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐటీడీఏ, ఉట్నూర్

ఏ. సంపత్ -- డీఎస్పీ, తెలంగాణ సీఐబీ, సైబర్ క్రైమ్స్





శ్రీమతి ఎం. సుభాషిణి -- డీఐజీ, రిజిస్ట్రేషన్ ఢ స్టాంప్స్ శాఖ

ఏ. శ్రీనివాస సుబ్బారావు -- సీనియర్ డైరెక్టర్ (ఐటీ), ఎన్ఐసీ

మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు, National Informatics Centrవ పూర్తిగా కొత్తగా, అత్యున్నత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సరికొత్త సిస్టమ్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేయాలని సూచించినట్లు తెలిపారు.

ఈ కమిటీ 15 రోజుల్లోగా ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించనుందని, ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని లోకేష్ కుమార్ పేర్కొన్నారు. భూముల రికార్డుల భద్రత, సమగ్రత, పారదర్శకత విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం..

వార్తా 2 లో

## మహిళా సాధికారతే అభివృద్ధికి బలమైన పునాది: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

వార్తా 2 లో

# ప్రజాబలం

02 జూలై 2026 గురువారం


## మారిన ఆప్ టెంపుల్ రన్

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం రాష్ట్రంలోని 22 పట్టణాల్లో ప్రతీ సోమవారం సాయంత్రం "ఏక్ శామ్ శివ్ కా నామ్" కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కార్యక్రమాల్లో శివుని పేరిట భజనలు, పూజలు నిర్వహించి, ధార్మిక సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళు_న్నారు. "జై శ్రీరాం", "హర హర మహాదేవ్" నినాదాలు ఇచ్చి, ప్రభుత్వ నిధులతోనే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అమృత్సర్లోని వాల్మీకి ఆశ్రమం అభివృద్ధి, పాటియాలాలో కాళీమాత ఆలయ నిర్మాణం వంటి ప్రకటనలు కూడా చేశారు. ముఖ్యమంత్రి తీర్థయాత్ర యోజన కింద సాలాసర్ బాలాజీ, ఖాతూశ్యాం, మథుర-బృందావన్, హృషికేష్-హరిద్వార్, ఆనంద్పూర్, అమృత్సర్ వంటి క్షేత్రాలకు ప్రజలను తీసుకెళ్లే హామీ ఇచ్చారు.ఈ పథకాలను పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. సీఎం భగవంత్ మాన్, కేజ్రీవాల్ ఇద్దరూ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ప్రజలు "జై శ్రీరాం" అని నినదించగా, నాయకులు "జై సియారామ్" అని చెప్పారు. కేజ్రీవాల్ మాట్లాడుతుండగా సీఎం భగవంత్ మాన్ను చూసి ప్రజలు చప్పట్లు కొట్టడం గమనార్హం.పంజాబ్లో ఆరు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పట్టణాల్లో హిందువులు గణనీయంగా ఉండటం, గ్రామాల్లో సిక్కులు ఎక్కువగా ఉండటం వల్ల హిందూ ఓట్లను ఆకర్షించడానికి ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు కనిపిస్తోంది. ఆప్ తనను తాను సెక్యులర్ పార్టీగా చెప్పుకుంటూ, ఇప్పుడు స్పష్టంగా హిందూ ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటోంది.సాధారణంగా ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు అంటే బీజేపీ గుర్తుకు వస్తుంది. సీఎం అయితే యోగా ఆదిత్యనాథ్ గుర్తొస్తారు. కానీ దేశంలో హిందువుల పునరేకీకరణ నేపథ్యంలో ఇప్పుడు అన్ని పార్టీలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఢిల్లీలో రెండోసారి అధికారంలోకి రావడానికి హనుమాన్ చాలీసా పాడిన ఆప్, పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ కూడా చండీ మంత్రం, హనుమాన్ చాలీసా ఆలపించింది. ఇప్పుడు పంజాబ్లో కూడా ఇదే వ్యూహం అనుసరిస్తోంది. అయితే కేజ్రీవాల్ ప్రకటనలు చేయడం, సీఎం భగవంత్ మాన్ వెనకబడి ఉండటం వల్ల పార్టీలో సీఎం, కన్వీనర్ మధ్య సఖ్యత లేదన్న అభిప్రాయం బయటకు వస్తోంది. రామనామం ఓట్లు తెచ్చే అవకాశం ఉందని ఆప్ భావిస్తోంది.దేశంలో రాజకీయ పార్టీలు కులం, మతం ఆధారంగా రాజకీయాలుచేస్తున్నాయి. అయితే ప్రస్తుతం హిందుత్వం బలంగా ఉంది. ఈ నేపథ్యంలో ఒకప్పుడు మైనారిటీలకు మద్దతు ఇస్తూ సెక్యూలరిజం అని చెప్పుకున్న పార్టీలు కూడా ఇప్పుడు హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఆప్ తన మొదటి దశలో "సెక్యులరిజం", "వ్యవస్థ మార్పు" అనే నినాదాలతో అధికారంలోకి వచ్చింది. కానీ ఇప్పుడు హిందూ మెజారిటీ ఓట్లు అవసరమైన చోట హిందూ ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా తన వ్యూహాన్ని మార్చుకుంటోంది.పంజాబ్లో సిక్కు-హిందూ సమతుల్యత ఉంది. పట్టణాల్లో హిందువులు ఎక్కువగా ఉండటం వల్ల వారి ఓట్లు కావాలంటే ఇలాంటి కార్యక్రమాలు అనివార్యం అని ఆప్ భావిస్తోంది. అయితే ఇది పార్టీ ఆదర్శాలకు విరుద్ధంగా ఉందని విమర్శకులు అంటున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక గమ్యస్థానాలకు జరిగిన ప్రయాణాల్లో 53 శాతానికి పైగా జెన్ జి, యువతరానిదే వాటా ఉండటం గమనార్హం. 2025తో పోలిస్తే ఈ సంఖ్య గణనీయంగా పెరగడం విశేషం.ఈ మార్పు కేవలం ప్రయాణ ధోరణి మాత్రమే కాదు.. యువతలో చోటుచేసుకుంటున్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోంది. బీచ్లు, పార్టీ హబ్లు, నైట్లైఫ్ గమ్యస్థానాల కంటే దేవాలయాలు, యోగా కేంద్రాలు, ధ్యాన క్షేత్రాల వైపు యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. వారు కేవలం దర్శనం కోసం కాకుండా, స్థానిక సంస్కృతిని అనుభవించడం, ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందడం, జీవితానికి అర్థవంతమైన అనుభూతులను జోడించుకోవడం కోసం ఈ ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.జెన్ జి తరానికి అత్యంత ఇష్టమైన ఆధ్యాత్మిక గమ్యస్థానంగా తిరుపతి నిలిచింది. ముఖ్యంగా బెంగళూరు?తిరుపతి మార్గం యువ యాత్రికులలో అత్యంత ప్రజాదరణ పొందిన రూట్గా అవతరించింది. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ దర్శనం కోసం లక్షలాది మంది యువకులు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. హైదరాబాద్?తిరుపతి మార్గం కూడా భారీ స్పందనను నమోదు చేసింది. దీంతో దక్షిణ భారతదేశ యువతలో తిరుపతి అత్యంత ప్రాధాన్యమైన పుణ్యక్షేత్రంగా నిలిచింది.తిరుపతి తర్వాత రిషికేశ్, తంజావూరు, వారణాసి(కాశీ), ఉజ్జయిని, నాందేడ్ వంటి ప్రాంతాలు యువ యాత్రికుల మన్ననలు పొందుతున్నాయి. ముఖ్యంగా యోగా, ధ్యానానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన రిషికేశ్కు వెళ్లిన వారిలో 59 శాతం మంది జెన్ జి యువతే కావడం విశేషం. మిలీనియల్స్ను కలుపుకుంటే దాదాపు మొత్తం సందర్శకుల్లో యువతరమే అధికంగా కనిపించింది.అలాగే చెన్నై?తంజావూరు, ఇండోర్?ఉజ్జయిని మార్గాలు కూడా యువ ప్రయాణికుల ఆదరణను పొందాయి. ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయానికి 2025 డిసెంబర్ చివరి వారం నుంచి 2026 జనవరి ప్రారంభం వరకు 12 లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చారు.వారణాసి, పూరీ, అమృత్సర్, హరిద్వార్ వంటి సంప్రదాయ ఆధ్యాత్మిక కేంద్రాలు కూడా యువతతో కిటకిటలాడుతున్నాయి. వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయానికి 2026 నూతన సంవత్సర రోజునే ఐదు లక్షల మందికి పైగా భక్తులు చేరుకోవడంతో క్యూలు మూడు కిలోమీటర్ల మేర విస్తరించాయి. మరోవైపు అయోధ్యలో రామ మందిర ప్రభావంతో సందర్శకుల సంఖ్య భారీగా పెరిగింది. పూరీ జగన్నాథ ధామ్లో కూడా యాత్రికుల రద్దీ రికార్డు స్థాయికి చేరుకుంది.మొత్తం మీద, ఈ కార్యక్రమాలు ఆప్కు హిందూ ఓట్లు తెచ్చే అవకాశం ఉందా లేదా అనేది ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే తెలుస్తుంది. రాజకీయాల్లో "సెక్యులరిజం" అనేది చాలా సార్లు సందర్భానుసారం మారిపోతుందని ఈ సంఘటన మరోసారి నిరూపిస్తోంది.

## మహిళా సాధికారతే అభివృద్ధికి బలమైన పునాది: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా




హైదరాబాద్, జులై 1, 2026: మహిళా సాధికారతే దేశ అభివృద్ధికి బలమైన పునాది అని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.

హైదరాబాద్లోని డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్లో బుధవారం నిర్వహించిన ఏపీఎంఏఎస్ (ఆ్యాపీూూా) రజతోత్సవాలు , "కమ్యూనిటీ లెడ్ పాత్వేస్ ఫర్ ఇన్క్లూజివ్ గ్రోత్" అంశంపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సును గవర్నర్ ప్రారంభించారు.

అనంతరం గవర్నర్ మాట్లాడుతూ....

ఏపీఎంఏఎస్ 25 ఏళ్ల ప్రయాణం కేవలం ఒక సంస్థ విజయగాథ మాత్రమే కాకుండా విశ్వాసం, సేవాభావం, నవకల్పన, సామాజిక మార్పుకు ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. మహిళలు, రైతులు, గ్రామీణ సమాజాన్ని సాధికారత దిశగా నడిపిస్తూ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.

స్వయం సహాయక సంఘాల ఉద్యమం ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక అభివృద్ధి ఉద్యమాల్లో ఒకటిగా ఎదిగిందని గవర్నర్ తెలిపారు. 2025 మార్చి 31 నాటికి దేశవ్యాప్తంగా 17 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలు స్వయం సహాయక సంఘాలతో అనుసంధానమయ్యాయని, 1.43 కోట్ల సంఘాలు బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై రూ.3.04 లక్షల కోట్లకుపైగా రుణాలను వినియోగిస్తున్నాయని వెల్లడించారు. ఇది కేవలం ఆర్థిక సమ్మిళితం మాత్రమే కాకుండా మహిళా నాయకత్వం, గ్రామీణ పారిశ్రామికత, సామాజిక మార్పుకు నిదర్శనమని అన్నారు.

తెలంగాణలో మహిళల స్వయం సహాయక సంఘాల బలోపేతంలో ఏపీఎంఏఎస్ విశేష పాత్ర పోషించిందని పేర్కొంటూ, ఇప్పటివరకు 6 లక్షలకు పైగా స్వయం సహాయక సంఘాలు, 23 వేల సమాఖ్యలు, 67 లక్షల మహిళా సభ్యులను సాధికారత దిశగా నడిపించిందని తెలిపారు. 'స్త్రీనిధి' వంటి కమ్యూనిటీ ఆధారిత ఆర్థిక సంస్థ ఏర్పాటులోనూ ఏపీఎంఏఎస్ కీలక పాత్ర పోషించిందన్నారు. 2026 మార్చి 31 నాటికి స్త్రీనిధి 32 లక్షల మంది సభ్యులకు రూ.25 వేల కోట్లకుపైగా రుణాలు అందించిందని వివరించారు.

ప్రస్తుతం ఏపీఎంఏఎస్ 86 రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేస్తూ సుమారు 40 వేల మంది చిన్న, సన్నకారు రైతుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొస్తోందని గవర్నర్ తెలిపారు.

'తెలంగాణ రైజింగ్--2047' కింద 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సహజ వ్యవసాయం, నీటి సంరక్షణ, విలువ ఆధారిత ఉత్పత్తులు, వాతావరణ అనుకూల సాంకేతికతలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

అభివృద్ధి ఫలాలు మహిళలు, చిన్న రైతులు, గిరిజనులు, గ్రామీణ యువతతో పాటు ప్రతి బడుగు కుటుంబానికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్" స్ఫూర్తితో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఆర్థిక సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేస్తే అభివృద్ధి చెందిన భారత నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఏపీఎంఏఎస్ భవిష్యత్తులోనూ నవకల్పన, భాగస్వామ్యం, ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, రజతోత్సవాల సందర్భంగా సంస్థ ప్రతినిధులు, వ్యవస్థాపకులు, ఉద్యోగులు, భాగస్వామ్య సంస్థలకు గవర్నర్ అభినందనలు తెలిపారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్ మాట్లాడుతూ.. రోడ్డు, నెట్ వర్క్ వ్యవస్థ అభివృద్ధి చెందిన ప్రస్తుత పరిస్థితుల్లో సరికొత్త, వినూత్న వ్యూహాలతో సమ్మిళిత అభివృద్ధికి సంస్థ కృషి చేయాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని,ఇందుకుఏపీఎంఏఎస్ తమవంతు సహకారంఅందించాలని కోరారు.

కార్యక్రమంలో చివరగా " A journey with many voices 25 years of waking together - 40 impression and openinios" అనే పేరుతో రూపొందించిన ఏపీఎంఏఎస్ పబ్లికేషన్ ను గవర్నర్ ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఏపీఎంఏఎస్ చైర్ పర్సన్ కాకి మాధవ రావు, కో ఫౌండర్ ఎస్పీ టక్కర్, సీఈఓ సి ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ను ఇంటిగ్రేట్ చేయాలి

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి




మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , సలహాదారు కె రామకృష్ణారావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

యంత్రాల ద్వారా వాస్తవిక పరిస్థితులను గ్రహించడం, పరిస్థితులను అర్థం చేసుకుని దానికి అనుగుణంగా చర్యలు తీసుకునే సామర్థ్యం కలిగిన ఫిజికల్ ఇంటెలిజెన్స్ విధానాన్ని అనలాగ్ ప్రతినిధులు ఈ సమావేశంలో వివరించారు. ఈ విధానం ముందుగా నిర్దేశించిన ప్రోగ్రామింగ్పై ఆధారపడకుండా, నిరంతర అభ్యాసం ద్వారా స్వయంగా అభివృద్ధి చెందే వ్యవస్థ అని వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే ఈ సాంకేతిక వ్యవస్థ పూర్తిగా నెక్ట్స్ జనరేషన్ ఇంటెలిజెన్స్ సదుపాయమని పేర్కొంటూ హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలు, వాటి ప్రయోజనాలను సమావేశంలో తెలిపారు.

సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఏ రకంగా తోడ్పతుందన్న అంశాలను తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, ఇతర లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ (Cognitive Cities) రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు.ఈ ఫిజికల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థపై అనలాగ్ సంస్థకు, ఎంఈఐఎల్కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని ముఖ్యమంత్రి సమక్షంలో సంస్థలు పరస్పరం అందజేసుకున్నాయి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా అనలాగ్ ప్రాథమికంగా ఈ మేరకు అంగీకారం తెలిపింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం..

### రైతుల కోసం రెండున్నర ఏళ్లలో లక్ష కోట్ల వ్యయం

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి ప్రతినిధి జూలై01 ప్రజాబలం:**ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా సత్తుపల్లి మండలంలోని కొత్తూరు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం చారిత్రక ఘట్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాల్లో రైతుల సంక్షేమం కోసం సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు.

గత పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తున్నామని, దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా రూ.21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయమని అన్నారు.

రైతులను కష్టాల్లోకి నెట్టిన వారే నేడు నీతులు చెబుతున్నారని విమర్శించిన ఎమ్మెల్యే, రైతుల పంటకు క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతు ధరకు పంటలను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.

అలాగే రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని, విద్యార్థులకు రుచికరమైన భోజనం, మెరుగైన విద్య అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా రాష్ట్ర మంత్రివర్గానికి రైతుల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో తెలంగాణ మహిళల్లో ఆనందం నెలకొందని, ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయని, అధికారం కోల్పోయిన వారు కడుపుమంటతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

## (సి.హెచ్.ప్రతాప్)

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పునాదుల వంటివి. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇవే మొదటి వైద్య సేవా కేంద్రాలు. అందుబాటులో, తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత్ర ఎంతో కీలకం. అందువల్ల వీటిని మరింత బలోపేతం చేయడం అత్యవసరం.


తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగంలో పలు సంస్కరణలు చేపడుతోంది. పట్టణాల్లో బస్తీ దవాఖానలు, గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువలో వైద్య సేవలను అందిస్తున్నాయి. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పాలీక్లినిక్‌లుగా అభివృద్ధి చేస్తూ నిపుణుల వైద్య సేవలను స్థానిక స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. దీంతో జిల్లా, బోధన ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఏరియా ఆసుపత్రులను కూడా బలోపేతం చేయడం సమానంగా అవసరం. ప్రాథమిక కేంద్రాల నుంచి రిఫర్ అయ్యే రోగులకు ప్రసూతి సేవలు, అత్యవసర చికిత్సలు, శస్త్రచికిత్సలు, నిపుణుల వైద్య సేవలు అందించడంలో ఏరియా ఆసుపత్రులు కీలక పాత్ర పోషిస్తాయి. అక్కడ అవసరమైన వైద్యులు, నర్సులు, ల్యాబ్ సదుపాయాలు, ఐసీయూలు, రక్తనిల్వ కేంద్రాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు--ఏరియా ఆసుపత్రులు--జిల్లా ఆసుపత్రుల మధ్య సమర్థవంతమైన రిఫరల్ వ్యవస్థ ఏర్పడితే రోగులకు సకాలంలో చికిత్స అందుతుంది.

ఇంకా కొన్ని ప్రాంతాల్లో వైద్య సిబ్బంది కొరత, మందుల లభ్యతలో లోపాలు, ఆధునిక పరికరాల కొరత వంటి సమస్యలు ఉన్నాయి. డిజిటల్ ఆరోగ్య రికార్డులు, టెలీమెడిసిన్ సేవలు, నిరంతర ఔషధ సరఫరా, ఆధునిక నిర్ధారణ పరికరాలు ప్రతి కేంద్రంలో అందుబాటులోకి రావాలి. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సహకారంతో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించాలి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందుతాయి. తెలంగాణ ఆరోగ్య రంగంలో చేపడుతున్న కార్యక్రమాలకు తగిన మౌలిక వసతులు, సాంకేతికత, మానవ వనరులను జోడించడం ద్వారా ప్రతి కుటుంబానికి నాణ్యమైన ఆరోగ్య భద్రతను అందించడం సాధ్యమవుతుంది. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి ఇదే బలమైన పునాది.

# ప్రేక్షకుల మన్నన పొందినమోహిని భస్మాసుర కూచిపూడి నృత్య రూపకం





హైద్రాబాద్ (అమెరికా ) జులై 1;అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని సిన్సినాటి లో ప్రముఖ సంస్థ డాక్టర్ రామినేని ఫౌండేషన్ మరియు తరంగిణి తెలుగు అసోసియేషన్ ఆఫ్ సిన్సినాటి సంయుక్త ఆధ్వర్యంలో సమర్పించిన కళా రత్న కె.వి సత్యనారాయణ రచన నృత్య దర్శకత్వం వహించిన మోహిని భస్మాసుర కూచిపూడి నృత్య రూపకం ఆశాంతము ప్రేక్షకుల మన్నన పొందినది. మోహినిగా కుమారి చదలవాడ శ్రీల హైంధవి, భస్మాసురునిగా చదలవాడ శ్రీధ వరాలి ఎంతో అద్భుతంగా పాత్ర పోషణ చేశారు. మిగిలిన పాత్రలో వంశీ నాట్య కళాశాల విద్యార్థులు ఎంతో చక్కగా పాత్ర పోషణ చేశారు. కళా రత్న కేవీ సత్యనారాయణ పది రోజులు ఈ నృత్య రూపకం రూపొందించడానికి సెన్సేనాటిలో ఉన్న నాట్య కళాకారులకు శిక్షణ ఇచ్చి ప్రదర్శించడం అయినది. మొత్తం 37 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది.అమెరికాలోనే ఉత్తమ థియేటర్స్ లో ఒకటైన ఎమరీ థియేటర్ లో ప్రదర్శన నిర్వహించడమైనది. ప్రదర్శన అనంతరం కె వి సత్యనారాయణ ను రాడా. రామినేని ఫౌండేషన్ ఛైర్మన్ రామినేని ధర్మాచార్య, ఏపీ భాజపా మీడియా వ్యవహారాల ఇన్‌ఛార్జ్ పాతూరి నాగభూషణం, డాక్టర్ చదలవాడ రాజ గోపాల్, చదలవాడ శారద, రామినేని సోదరులు కె వి సత్యనారాయణ ప్రతిభను నాట్య కళకు వారు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సత్కరించారు.

# సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు.

## అధిక లాభాలు వస్తాయని నమ్మించి 94 లక్షల మోసం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై01 ప్రజాబలం:**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఉద్యోగికి వాట్సాప్ ద్వారా పరిచయమైన నిందితులు,టోల్టా క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ క్లబ్ పేరిట ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే భారీ లాభాలు వస్తాయని ఆశ చూపారు. వాట్సాప్ లింకులు, ట్రేడింగ్ అప్లికేషన్ల ద్వారా బాధితుడితో దశలవారీగా సుమారు రూ.94 లక్షలు పెట్టుబడులు పెట్టించి మోసానికి పాల్పడ్డారు.

ఈ కేసు దర్యాప్తులో భాగంగా రూ.13 లక్షలు జమ అయిన బ్యాంక్ ఖాతాల యజమానులు ఆశీనా (35), నిసముద్దీన్ (42)లను కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం నగరంలో సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం నిందితులను ట్రాన్సిట్ వారెంట్‌పై ఖమ్మంకు తీసుకొచ్చి సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరచగా, కోర్టు రిమాండ్‌కు తరలించింది.

ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన సైబర్ క్రైమ్ డీఎస్పీ సి.హెచ్.ఆర్.వి. ఫణిందర్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు వెంకట కృష్ణారావు, నాగేంద్ర, కృష్ణ ప్రసాద్, స్వప్నతో పాటు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ అభినందించారు.

# రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే కవిత

సికింద్రాబాద్ రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రజలంతా తమను ఆశీర్వదిస్తారని టీ ఆర్ ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన జండా పండుగ సందర్భంగా నేడు సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని చిలకలుగూడ చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవిత హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అములు కాకపోవడంతో పేదలు చాలా బాధపడుతూ ఉన్నారని తెలిపారు. పేదల పట్ల ఈ ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో తమ పార్టీ రాష్ట్రంలో జరిగే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తుందని పేర్కొన్నారు.

# తెలంగాణ కాషాయం పార్టీలో భారీ మార్పులు



హైదరాబాద్ జులై 1: భారతీయ జనతా పార్టీలో త్వరలోనే భారీ స్థాయిలో మార్పులు జరగనున్నట్టు సమాచారం. పార్టీతో పాటు ప్రభుత్వంలోనూ మార్పులు చేయనుండగా తెలంగాణలోనూ మార్పులు, చేర్పులు జరగనున్నాయి. ఈ మే-రకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ ముఖ్య నేతలకు సంకేతాలు ఇచ్చినట్టు తెలిసింది. కేంద్రంలో మంత్రివర్గ విస్తరణ చేయనున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతుండగా జూలైలో మార్పులు చేర్పులు ఉంటాయని పార్టీ నాయకులు సైతం చెబుతున్నారు. జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఎన్నికైన కొత్త జాతీయ కార్యవర్గాన్ని ఇంకా ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ అనంతరం జాతీయ కమిటీని ప్రకటించే ఛాన్స్ ఉందని సమాచారం. దేశంలోని 7 రాష్ట్రాలకు 2027లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ఇంఛార్జిలను కూడా మార్చే ఛాన్స్ ఉందని తెలిసింది. తెలంగాణ నుంచి కొత్త వారికి అవకాశాలు రానున్నాయని, ఇతర రాష్ట్రాల ఇంఛార్జిలుగా సేవలు అందించడానికి ఇక్కడి నేతలు సైతం ఉత్సాహంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది.

10 రోజుల్లో డిక్లేర్

కేంద్ర మంత్రి పదవి విషయంలో ఇంకా స్పష్టత రాకపోయినా మార్పులు చేర్పులు ఉంటాయని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. ఆ దిశగానే కేంద్రంలోని కీలక నాయకులు కసరత్తు చేస్తున్నారని చెబుతున్నారు. మంత్రివర్గ విస్తరణ జరిగిన తర్వాత పార్లమెంట్సమావేశాలు ఆ సమావేశాల్లో నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు బిల్లులను మరోసారి పార్లమెంట్లో పెట్టి ఆమోదింపచేసే విధంగా తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయంటున్నారు. ఇదే జరిగితే ఇంకా ఎక్కువ సా-యిలో మార్పులు ఉంటాయని, మహిళలకు ఇప్పటి నుంచే ప్రాతినిధ్యం పెంచే అవకాశం ఉందని సమాచారం. కేంద్ర పార్టీ కమిటీలో పలువురు రాష్ట్రానికి చెందిన నేతలు తమకు అవకాశం దక్కుతుందని ఆశతో ఉన్నారు. ఇప్పటివరకు జాతీయ కమిటీలో ఉపాధ్యక్షురాలిగా ఎంపీ డీకే అరుణ, కార్యవర్గ సభ్యులుగా ఎంపీ ఈటల రాజేందర్ ఉన్నారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి తమిళనాడు సహ ఇంఛార్జిగా ఉన్నారు. కేంద్ర మంత్రివర్గంలో తమకు స్థానం దక్కుతుందని ఎంపీలు ఎవరికి వారు నమ్ముతున్నారు. 9 మంది ఎంపీలు ఉండగా ఇద్దరు మ తులుగా ఉన్నారు. మిగిలిన ఏడుగురు ఏవరికి వారు తమకే మంత్రి పదవి వస్తుందని అంచనా వేసుకుంటున్నారు. ఈ సస్పెన్స్కు మరో 10 రోజుల్లో తెరపడనున్నట్టు పార్టీ నాయకులు చెబుతున్నారు.

# అయోధ్య రాముడి గుడిలో దొంగతనానికి యూపీ, కేంద్ర ప్రభుత్వలే బాధ్యత వహించాలి

## జగ్గారెడ్డి డిమాండ్




హైద్రాబాద్ జులై 1; అయోధ్య రాముడి గుడిలో దొంగతనానికి యూపీ, కేంద్ర ప్రభుత్వలే బాధ్యత వహించాలని జగ్గారెడ్డి... పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి డిమాండ్ చేశారు.

బుధవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ

సాక్ష్యత్తు అయోధ్య రాముడి గుడిలో దొంగతనం జరిగింది.

అయోధ్య లో గుడికి వెళ్ళే భక్తులు భక్తి, ప్రేమ తో హుండీలో కానుకలు వేసి వెళ్తారు.

ఏ రోజైతే అయోధ్య రామాలయంలో దొంగతం జరిగిందో అప్పటి నుండి మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

కానీ రాహుల్ గాంధీ తక్షణమే స్పందించారన్నారు.

పార్లిమెంట్ మెంబెర్స్ తో కమిటి వేసి అయోధ్య వెళ్ళి విజిట్ చేసి వచ్చారు.

దేవుడి గుడిలో దొంగతనం జరగడం తో ప్రజల నమ్మకం పోయింది

దీనికి యూపీ, కేంద్ర ప్రభుత్వలే బాధ్యత వహించాలన్నారు.

40 ఏళ్ల నుండి బీజేపీ రాముడి పేరుతో రాజకీయం చేసి ప్రభుత్వం లోకి వచ్చారు.

కేంద్రం లో బీజేపీ అధికారం లో ఉంది అంటే కేవలం అయోధ్య లో రాముడి గుడి పేరుతో నే..కేవలం గుడి కట్టడమే మీ బాధ్యత కాదు.

దాని సక్రమంగా చూసుకోవడం కూడా మీ బాధ్యతే..దేవుడి పేరుతో అధికారంలోకి వచ్చారు కానీ మోడీ, అమిత్ షా ఎందుకు మాట్లాడలేదు.

మేము రాజకీయం చేయడం లేదు... ప్రశ్నిస్తున్నాము

అయోధ్య లో గుడి కట్టి మీరు పబ్లిసిటీ తీసుకున్నారు.

కానీ దొంగతనం జరిగితే మాత్రం బాధ్యత వహించడం లేదు.

మీకు శ్రీరాముడు కేవలం ఓటు బ్యాంక్ మాత్రమేనా..!ప్రశ్నించారు.

రాజకీయాలకు వాడుకొని ఇలా వదిలేస్తారా..!

దొంగతనం జరిగితే ఇప్పటివరకు పట్టించుకోరా...?

ట్రస్ట్ సభ్యులతో రాజీనామా చేయించారు.. ఇంతే నా చేసేది.ప్రతి భక్తుడికి మీరు సమాధానం చెప్పాలని జగ్గా రెడ్డి డిమాండ్ చేశారు

దేవుడి పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ముచేయకండి

దేవుడి పూజ చేసి మోడీ పబ్లిసిటీ తీసుకుంటారు.

కాని రాహుల్ గాంధీ పూజ చేస్తారు పబ్లిసిటీ తీసుకోరు.

రాహుల్ గాంధీ దేవుడు చెప్పిన విషయాలను ఆచరణలో పెడుతారు.

స్వాతంత్రానికి ముందు మోడీ, అమిత్ షా చిన్న పిలల్లు, అప్పుడే పుట్టినరోజు ఉంటారు.

రాముడి పాలసీ నే జవహర్ లాల్ నెహ్రూ అమలు చేశారు అలాగే పరిపాలించారు.

రాముడు ఎలా పరిపాలించారు రాహుల్ కుటుంబం అలాగే పరిపాలించింది, పరిపాలిస్తుంది కానీ పెద్ద పెద్ద మాటలు చెప్పే మోడీ, అమిత్ షా మాత్రం అలా చేయడం లేదు.కనీసం దొంగతనం జరిగితే ఇప్పటివరకు మోడీ, అమితాషా బాధ్యతగా మాట్లాడలేదు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ చిన్న చిన్న వి జరుగుతుంటాయని అంటున్నారు.

అయోధ్య లో దొంగతనం జరిగితే చిన్న విషయమా..!

రాంచందర్ రావు జాతీయ పార్టీ కి రాష్ట్ర అధ్యక్షుడు ఇది చిన్న విషయంగా కనిపిస్తుందా..!

ప్రజలు ఇది గమనించాలి..

ఆదే కేంద్రం లో బీజేపీ అధికారంలో లేకపోతే, యూపీ లో అధికారం లో లేకపోతేఇలా దొంత తనం జరిగి ఉంటే ఊరుకునే వరా..!మీరు అధికారం లో ఉంటే చిన్నది....!

కాంగ్రెస్ అధికారం లో ఉంటే పెద్దదిగా చూపించి దేశం అంత ఉద్యమం చేసే వారు కదా..!

కానీ రాహుల్ గాంధీ అలా చేయడం లేదు...దొంగతనం జరిగింది బాధ్యత తీసుకోండి అంటున్నారు.ఇదే బిజీపీ - కాంగ్రెస్ కి మధ్య ఉన్న తేడా.

# కులాలు లేకుండా రాజకీయం సాధ్యమేనా

విజయవాడ, జూలై 1 జనసేన అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్ లో నెరవేరుతుందా? అన్నది ఇప్పుడు సందేహంగా మారింది. కులాల ప్రస్తావన చేయకుండానే రాజకీయాలు చేస్తానని పవన్ కల్యాణ్ చెప్పడం ఆచరణలో సాధ్యమేనా? అన్న చర్చ జరుగుతుంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అంటే కులాలతో ముడిపడి ఉన్న రాజకీయం. గత కొన్ని దశాబ్దాలుగా కులాల మధ్యనే రాజకీయం నడుస్తుంది. ఇప్పుడు పవన్ కల్యాణ్ కుల జాడ్యాన్ని కూకటి వేళ్లతో పీకివేయాలని ప్రయత్నించడం సాహసోపేతమైన చర్యగానే చూడాలి. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అయినా కులం పునాదుల మీద నడవాల్సిందే. కొన్ని ఏళ్లుగా అన్ని పార్టీలూ అదే కోవలో నడుస్తున్నాయి కానీ ఇటీవల పవన్ కల్యాణ్ తాను కులం ప్రస్తావన లేకుండానే రాజకీయాలు చేస్తానని చెప్పడం ఒకింత ఆశ్చర్యకరమే. కులాలు పేరు చెప్పి తాను ఓట్లు అడగనని కూడా పవన్ కల్యాణ్ అనడం వచ్చే ఎన్నికల ప్రచారం వరకూ ఆగాల్సిందే. ఎందుకంటే గత ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ కులం ప్రస్తావన తెస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ట్రోల్ చేస్తున్నారు. కానీ వచ్చే ఎన్నికల్లోనూ కాపు సామాజికవర్గం అండ పవన్ కల్యాణ్ కు అవసరం ఉంటుంది. అప్పుడు ఏం చేస్తారన్నది జనసైనికుల్లోనూ చర్చ మొదలయింది. అయితే పవన్ కల్యాణ్ కు సినిమాల పరంగా కులాలకు, మతాలకు అతీతంగా అభిమానులు ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ రాజకీయాలకు వచ్చే సరికి వేరుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకున్న కాపు సామాజికవర్గాన్ని తెలివైన ఏ రాజకీయ నాయకుడు దూరం చేసుకోరు. పవన్ కల్యాణ్ కూడా అదే విశ్వాసంతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల సమయానికి తనను వదిలి వెళ్లరన్న ధీమాలో ఆయన ఉన్నారు. కేవలం కాపు సామాజికవర్గం ఓట్లతోనే ఎవరూ గెలవలేరన్న పవన్ కల్యాణ్ మాటల్లోనూ నిజం లేకపోలేదు. అందుకే ముందుగా మిగిలిన సామాజికవర్గ ఓటర్లను దగ్గరకు తీసుకోవడం ప్రథమ లక్ష్యంగా పవన్ కల్యాణ్ పెట్టుకున్నట్లు కనపడుతుంది. చివరకు కాపులు తనను వీడి పోరన్న నమ్మకమే పవన్ ను నోట ఆ మాట పలకిస్తుందంటున్నారు. మరి ఎన్నికల నాటికి పవన్ మాట తీరు ఎలా మారుతుందన్నది చూడాలి.

**నాయకత్వ లక్షణాలపై 3 రకాల అప్లికేషన్లు**

మీరు జనసేన కార్యకర్తా.. నేతగా ఎదగాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం. అప్లికేషన్ సమర్పించండి అంటోంది ఆ పార్టీ అధిష్టానం. పైస్థాయిలో ఉండే లీడర్లు.. కిందిస్థాయి నేతలను నియమించడం, అన్ని పార్టీల్లో ఆనవాయితీగా వస్తోంది. అయితే జనసేన కార్యకర్తల నుంచే నేతలు పుట్టుకురావాలనే ఆలోచనకు, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. ఓ ఆకారం ఇచ్చారు. దీంతో కార్యకర్తలను మాత్రమే కాదు.. పార్టీ కోసం నాయకులను తయారుచేసే ఫ్యాక్టరీగా జనసేన మారుతోంది. దీనిలో భాగంగా క్షేత్రస్థాయిలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్, మండల, గ్రామస్థాయిలో నేతలుగా ఎదగాలనే ఆసక్తి, రాజకీయ శక్తి ఉన్న జనసైనికులు, వీర మహిళలను ప్రోత్సహిస్తోంది. అభ్యర్థుల నుంచి ఐదు రోజుల పాటు అప్లికేషన్లు తీసుకుంటారు. దీనికోసం క్షేత్రస్థాయిలో 32మందితో పరిశీలన కమిటీ ఏర్పాటుచేశారు. అప్లికేషన్ తీసుకున్నాక, కార్యకర్తలు ఏ ఉద్దేశంతో వస్తున్నారు.. ఎలా పనిచేస్తారు.. వాళ్ల నాయకత్వ లక్షణాలపై స్క్రూటినీ చేస్తారు. దీనికోసం మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో మూడు రకాల డెస్కులు ఏర్పాటుచేశారు. అక్కడ మూడు రకాల అప్లికేషన్లు ఇస్తారు. ఎవరు ఏ కేటగిరీ కింద అప్లయ్ చేయాలనుకుంటే, ఆ అప్లికేషన్ తీసుకోవచ్చు. పార్లమెంట్ స్థాయి నాయకులు, అసెంబ్లీ స్థాయి నాయకులు, మండల, గ్రామస్థాయి? ఇలా రకరకాల స్థాయిల్లో నాయకులను నియమించుకునేందుకు, పార్టీ శ్రేణుల్లో ఆసక్తి ఉన్నవారి నుంచి అప్లికేషన్లు స్వీకరిస్తామన్నారు మంత్రి కందుల దుర్గేష్. క్షేత్రస్థాయిలో నాయకులను నియమించడంలో, పవన్ కల్యాణ్ నిర్ణయమే ఫైనల్ అని మంత్రి తేల్చిచెప్పారు. కార్యకర్తలే నేతలుగా ఎదిగితే? క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందనే ఆలోచనతో జనసేన ఈ కార్యాచరణ చేపట్టింది.

# రాజధాని పనులు ఎవరి ట్రాప్ లో ఎవరు

అమరావతి, జూలై 1 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని అమరావతి చాప్టర్ ఎప్పుడూ అత్యంత సున్నితమైన, ఉద్వేగభరితమైన అంశం. సార్వత్రిక ఎన్నికల్లో చారిత్రాత్మక పరాజయం తర్వాత కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు, చేస్తున్న పర్యటనలు ఆ పార్టీకి మేలు చేయడం పక్కన పెడితే.. ప్రజల్లోకి తీవ్రమైన చర్చకు కారణం అవుతున్నాయి. తాజాగా అమరావతి పరిధిలో వైసీపీ నేతలు చేపట్టిన పర్యటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయడం, దానిని అడ్డం పెట్టుకుని అధికార తెలుగుదేశం పార్టీ కూటమి తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగడం ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజధాని విషయంలో వైసీపీ ఏం చేసినా అది ఆ పార్టీకే సెల్ఫ్ గోల్ లా మారుతోందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. అమరావతి రాజధానికి భూములు ఇవ్వడానికి ఇష్టపడని అతికొద్ది మంది వ్యక్తులను, తమ పార్టీ సానుభూతిపరులను తెరపైకి తెచ్చి వైసీపీ సరికొత్త రాజకీయ నాటకానికి తెరలేపిందని టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో పనులు శరవేగంగా పుంజుకుంటున్న తరుణంలో.. ఎలాగైనా ఈ పనులను అడ్డుకోవాలని, ఇక్కడ మళ్లీ వివాదాలు రాజేయాలనే కుట్రతోనే వైసీపీ నేతలు ఈ పర్యటనలు పెట్టుకున్నారని టీడీపీ నేతలు అంటున్నామని. తాము అధికారంలో ఉంటే మావిగన్ అంటామని, విపక్షంలో ఉంటే మళ్లీ అమరావతి ఆపేస్తామని మాట్లాడే నేతలు ఇక్కడికి వస్తే.. సహజంగానే రైతులు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని కూటమి శ్రేణులు వాదిస్తున్నాయి. వైసీపీ నేతల పర్యటనలో స్థానిక రైతులు కాకుండా.. గతంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై భౌతిక దాడులకు పాల్పడిన నిందితులు, పలువురు పేరుమోసిన రౌడీషీటర్లు ఉండటం ఆ పార్టీని మరింతగా డిఫెన్స్‌లో పడేసింది. శాంతిభద్రతల సమస్యను సృష్టించడానికే రౌడీ మూకలతో రాజధాని గ్రామాల్లోకి వచ్చారనే విమర్శలకు వైసీపీ బలమైన కౌంటర్ ఇచ్చుకోలేకపోయింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో వైసీపీ వ్యూహాత్మకంగా తీవ్రమైన పొరపాటు చేసింది. నిజంగానే అమరావతి పరిధిలో భూ నష్టపరిహారం లేదా ల్యాండ్ పూలింగ్ విషయంలో ఎవరికైనా అన్యాయం జరిగి ఉంటే, వారు న్యాయపోరాటం చేసుకోవడానికి లీగల్ సెల్ ద్వారా సహాయం చేయడం పూర్తిగా వేరు. కానీ, అలా కాకుండా వందలాది మంది అనుచరులతో, వివాదాస్పద వ్యక్తులతో రాజధాని ప్రాంతంలోకి ప్రవేశించి ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించడం ద్వారా.. రాజధాని అభివృద్ధికి తాము పూర్తిగా వ్యతిరేకమనే పాత ముద్రను వైసీపీ స్వయంగా మరింత బలోపేతం చేసుకున్నట్లయింది. ఇది చంద్రబాబు ప్రభుత్వానికి రాజకీయంగా ఒక అయాచిత అస్త్రాన్ని అందించింది. టీడీపీకి విమర్శలు గుప్పించడానికి మంచి అవకాశం దొరికింది. ఐదేళ్ల పాటు అమరావతిని శ్మశానం అని, 'భూ కుంభకోణం' అని అవహేళన చేసిన వైసీపీ.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఇక్కడ తిరుగుతోందని మంత్రులు లోకేష్, నారాయణలు నిలదీస్తున్నారు. తాము అమరావతిని గ్లోబల్ సిటీగా మారుస్తుంటే.. వైసీపీ మళ్లీ విధ్వంసానికి ప్లాన్ చేస్తోందని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో టీడీపీ విజయవంతమైంది. దీనివల్ల అమరావతి సెంటిమెంట్ ఉన్న కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీపై మరింత వ్యతిరేకత పెరుగుతుందని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాజధాని అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ ఒక స్పష్టమైన, స్థిరమైన విధానానికి రావలసిన అవసరం ఉందని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు మావిగన్, మూడు రాజధానుల ముసుగును వదలకుండా.. మరోవైపు అమరావతిలో హక్కుల పోరాటం అంటూ రెండు పడవల ప్రయాణం చేయడం వల్ల రాజకీయంగా ఎలాంటి మైలేజ్ రాదు. ప్రజల నాడిని పసిగట్టకుండా ఇలాంటి ఉద్రిక్త పర్యటనలు కొనసాగిస్తే, రాబోయే రోజుల్లో పార్టీ ఉనికి క్షేత్రస్థాయిలో మరింత ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని అంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై మీనమేషాలు

విజయవాడ, జూలై 1 ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల జైత్రయాత్ర తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ప్రస్తుతం ఎలాంటి అడ్డంకులు లేవు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో కూటమికి అనుకూల గాలి స్పష్టంగా వీస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని మెజారిటీ పంచాయతీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు మున్సిపల్ సంస్థల పదవీ కాలం ముగిసిపోయి, స్థానిక సంస్థలన్నీ ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లాయి. సాధారణంగా ఇలాంటి క్లీన్ పొలిటికల్ అట్మాస్ఫియర్ ఉన్నప్పుడు ఏ అధికార పార్టీ అయినా తక్షణమే స్థానిక ఎన్నికలు జరిపి కింది స్థాయి వరకు అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తుంది. కానీ, ఏపీలో మాత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎప్పుడు అంతర్గత సమీక్షలు జరిగినా మరో రెండు, మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు అని చెబుతారు కానీ.. అడుగు ముందుకు పడటం లేదు. వేసవి సెలవుల కాలంలోనే పంచాయతీ, పురపాలక ఎన్నికలను పూర్తి చేసి ఉంటే అడ్మినిస్ట్రేటివ్ పరంగా ఎంతో అనుకూలంగా ఉండేది. అయినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయకపోవడం వెనుక ప్రధాన కారణం వైసీపీ లోకల్ క్యాడర్ ను మరింత అలసిపోయేలా చేయడమేనని అనుకుంటున్నారు. మరికొన్నాళ్ల పాటు ప్రత్యేకాధికారుల పాలన కొనసాగిస్తూ, గత ప్రభుత్వ అవినీతిపై విచారణలు జరిపి, లీగల్‌గా వారిని కట్టడి చేయడం ద్వారా.. వైసీపీకి కనీసం పోటీ చేసే ఓపిక లేకుండా చేసే ప్లాన్ ఉందన్న అభిప్రాయం వినిపిస్?తంది. మరోవైపు, స్థానిక ఎన్నికల జాప్యం వెనుక కూటమి అంతర్గత సమీకరణాల లెక్కలు కూడా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల పంపకం పైస్థాయిలో సజావుగా సాగిపోయింది కానీ, గ్రామ స్థాయికి వచ్చేసరికి టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. ప్రతి ఊరిలోనూ ప్రెసిడెంట్ సీటు కోసం, ప్రతి డివిజన్‌లోనూ కార్పొరేటర్ సీటు కోసం ఇరు పార్టీల స్థానిక నేతలు పట్టుబడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ ఎన్నికలు పెడితే తమ్ముళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలై కూటమి సఖ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను ముగించి, కీలక నేతలకు వివిధ కార్పొరేషన్లలో సర్దుబాటు చేసిన తర్వాత.. నియోజకవర్గాల వారీగా పూర్తి సమన్వయం కుదిరినప్పుడే స్థానిక సంస్థల బరిలోకి దిగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సూపర్ సిక్స్ హామీల అమలు కూడా ఈ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ప్రస్తుతానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పునరుద్ధరణపైనే పూర్తి నిధులు, శ్రద్ధ పెడుతోంది. స్థానిక ఎన్నికలు వస్తే ప్రభుత్వ యంత్రాంగం అంతా మళ్లీ కోడ్ పరిధిలోకి వెళ్లిపోతుంది, పరిపాలన స్తంభిస్తుంది. అలా కాకుండా, మొదట ప్రభుత్వ గ్యారంటీల అమలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రజల్లో పూర్తి స్థాయి నమ్మకం సంపాదించిన తర్వాత.. ఆ ఊపులోనే స్థానిక ఎన్నికలను ఏకపక్షంగా స్వీప్ చేయాలనేది చంద్రబాబు అసలు వ్యూహం. చంద్రబాబు నాయుడు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, శత్రువు పూర్తిగా బలహీనపడే వరకు, తన కూటమి శ్రేణులు పూర్తి సమన్వయానికి వచ్చే వరకు ఓపికగా వేచి చూస్తున్నారు. బడ్జెట్ ఆమోదం, నామినేటెడ్ పదవుల ప్రక్రియ ముగిసిన తర్వాత.. బహుశా ఈ ఏడాది ఆఖర్లో లేదా వచ్చే ఏడాది ప్రారంభంలోనే స్థానిక సమరానికి శంఖారావం పూరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతవరకు ప్రత్యేకాధికారుల ద్వారానే గ్రామాలు, నగరాల్లో కూటమి మార్క్ పాలనను జనానికి రుచి చూపించాలనేదే ప్రభుత్వ ప్రస్తుత రోడ్ మ్యాప్ అనుకోవచ్చు.

# సునీల్ కు షాకిచ్చిన భార్య

అమరావతి, జూలై 1 ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్.. మంగళవారం(జూన్ 30) రిటైర్మెంట్ కానున్నారు. గతంలో ఆయన సీఐడీ చీఫ్‌గా పనిచేశారు. ఆ సమయంలో రఘు రామను లక్ష్యంగా చేసుకున్నారన్న వాదన ఉంది. వైసీపీ నేతలకు సహకరించి ఆయనను వేధించారని కేసు కూడా నమోదైంది. ఇదిలావుంటే, కూటమి సర్కారు వచ్చిన తర్వాత.. ఆయనను సస్పెండ్ చేశారు. గతంలో అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న సమయంలో ఉన్నతాధికారులకు చెప్పకుండానే విదేశాలకు వెళ్లారన్నది ఆయనపై ఉన్న మరో ఆరోపణ. ప్రస్తుతం ఈ విషయంపైనే ప్రభుత్వం విచారణ చేస్తోంది. కోర్టులో ఈ కేసు పెండింగులో ఉంది. ఇంతలోనే సునీల్ కుమార్ రిటైరయ్యారు. అయితే.. ఆయనకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిలుపుదల చేయరాదని, రిటైర్మెంట్ విషయంలో కేసులను చూపించి ఇబ్బందులు కలిగించరాదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయితే.. అసలు సమస్య ఐపీఎస్ సునీల్ కుమార్ సతీమణి నుంచే ఎదురైంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద దక్కే సుమారు కోటి రూపాయలకు పైగా సొమ్మును నిలుపుదల చేయాలంటూ ఆమె ప్రభుత్వానికి విన్నించారు.

ఈ మేరకు సునీల్ సతీమణి అరుణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. తన భర్తతో తనకు కుటుంబ పరమైన వివాదాలు ఉన్నాయని.. 2017లోనే తాను కోర్టును ఆశ్రయించి గృహ హింస చట్టం కింద కేసు పెట్టానని పేర్కొన్నారు. ఈ కేసులో పెండింగులో ఉన్న నేపథ్యంలో బెనిఫిట్స్‌ను నిలుపుదల చేయాలని కోరారు. ఒకవేళ ఇప్పుడే ఆ సొమ్మును ఆయనకు ఇచ్చేస్తే భవిష్యత్తులో తనకు ఇబ్బంది ఏర్పడుతుందని.. ఆ సొమ్మును ఇతరుల ఖాతాలకు మళ్లించే ప్రమాదం ఉందని అరుణ పేర్కొన్నారు. తన జీవించే హక్కును దృష్టిలో పెట్టుకొని.. సునీల్‌కుమార్ రిటైర్మెంటు బెనిఫిట్స్‌ను నిలుపుదల చేయాలని ఆమె కోరారు. ఈ లేఖను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం బెనిఫిట్స్‌ను నిలుపుదల చేస్తూ.. సోమవారం మరో ఉత్తర్వు జారీ చేసింది. దీంతో సునీల్‌కు సొమ్ము విడుదల వ్యవహారం సంకటంగా మారింది. అయితే.. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకునే అవకాశాలు చాలా తక్కువ. గతంలో సుప్రీంకోర్టు కూడా ఉద్యోగి జీత భత్యాలు సహా.. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై ఆ ఉద్యోగికి మాత్రమే హక్కు ఉంటుందని.. స్పష్టం చేసింది. ఈ నిధులను ఆపేందుకు లేదా వేరే వారికి బదిలీ చేసేందుకు సంపూర్ణ హక్కు ఉద్యోగికి మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది. దరిమిలా.. ఇప్పుడు సర్కారు ఏం చేస్తుందన్నది చూడాలి.

**ఇక సినిమా కష్టాలే**

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేసిన సునీల్ కుమార్.. అప్పట్లో ప్రతిపక్ష నేతలను, విమర్శకులను తీవ్రంగా టార్గెట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును నాటి కస్టడీలో భౌతికంగా హింసించిన కేసులో సునీల్ కుమార్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆయన ఇప్పటికే గుంటూరు సీసీఎస్ పోలీసుల ముందు విచారణకు కూడా హాజరయ్యారు.

ఒకవేళ ఆయన ఏదైనా రాజకీయ పార్టీలో చేరి మైక్ పట్టుకుందామని భావించినా.. ఈ కస్టోడియల్ టార్చర్ కేసుతో పాటు అగ్రిగోల్డ్ బాధితుల రిలీఫ్ ఫండ్స్ దుర్వినియోగానికి సంబంధించి అవినీతి నిరోధక శాఖ జరుపుతున్న అధికారిక విచారణలు ఆయనకు నిరంతరం చట్టపరమైన చిక్కులను తెచ్చిపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. సునీల్ కుమార్ రాజకీయ భవిష్యత్తుకు కేవలం ప్రభుత్వ పరమైన కేసులే కాకుండా.. క్షేత్రస్థాయిలో సొంత సామాజికవర్గ సీనియర్ లీడర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దళిత అజెండాతో ఆయన నడుపుతున్న అంబేద్కర్ ఇండియా మిషన్ అనే సంస్థ వెనుక ఉన్న అసలు రహస్యాలను దళిత నేతలే బట్టబయలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి గోదావరి జిల్లాల సీనియర్ దళిత నేత, మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ కుమారులు గత కొన్ని వారాలుగా సోషల్ మీడియా వేదికగా సునీల్ కుమార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పొలిటికల్ వార్ నడుపుతున్నారు. ఒక ఐపీఎస్ అధికారిగా ఉంటూ సునీల్ కుమార్ నడిపిన మత సంస్థల వివరాలు, దానికి విదేశాల నుండి వచ్చినట్లు చెప్తున్న నిధులు, భారీ ఆర్థిక లావాదేవీలు, యన కూడబెట్టిన బినామీ ఆస్తుల లెక్కలను ఆధారాలతో సహా పబ్లిక్ డొమైన్‌లోకి తీసుకువచ్చారు.

దళితుల సంక్షేమం పేరిట సునీల్ కుమార్ తన సొంత సామ్రాజ్యాన్ని ఏ విధంగా నిర్మించుకున్నారనే అంశంపై హర్షకుమార్ వర్గం చేసిన దాడులు ఆయన సామాజిక క్రెడిబిలిటీని తీవ్రంగా దెబ్బతీశాయి. ఇప్పటివరకు ఐపీఎస్ హోదా, సర్వీస్ రూల్స్ అడ్డం పెట్టుకుని తనపై వచ్చే ఆరోపణలను సాంకేతికంగా ఎదుర్కొన్న సునీల్ కుమార్‌కు.. ఇకపై అలాంటి రక్షణ కవచాలేవీ ఉండవు. సాధారణ పౌరుడిగా మారిన తరుణంలో.. ప్రభుత్వం ఆయన ఆర్థిక మూలాలను, ట్రస్టుల వెనుక ఉన్న విదేశీ ఫండింగ్ నెట్‌వర్క్‌ను లోతుగా తవ్వేందుకు సిద్ధమవుతోంది. ఈ లెక్కలన్నీ పూర్తిగా బయటకు తీసి ప్రజల ముందు పెడితే.. పీవీ సునీల్ కుమార్‌కు సామాజికంగా ఎలాంటి గౌరవం ఇవ్వాలో, ఆయనను నాయకుడిగా అంగీకరించాలో లేదో ప్రజలే స్వయంగా తేల్చుకుంటారు. ఖాకీ చొక్కా విడిచాక సింహంలా రాజకీయాల్లోకి వద్దామనుకున్న మాజీ ఐపీఎస్ అధికారి.. ఇప్పుడు చుట్టుముట్టిన లీగల్ కేసులు, ఆస్తుల వివాదాల చక్రబంధం నుండి ఎలా బయటపడతారనేది ఆయన చేతుల్లోనే ఉంది.

# భారీగా తగ్గిన పోర్టుల పరిధి

నెల్లూరు, జూలై 1, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామాయపట్నం, మచిలీపట్నం ఓడరేవుల నోటిఫైడ్ పరిధిని ప్రభుత్వం భారీగా తగ్గించింది. గత ప్రభుత్వం ఈ పోర్టుల పరిధిని అత్యధిక కిలోమీటర్ల మేర విస్తరిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్లను సవరిస్తూ కూటమి ప్రభుత్వం తాజా ఉత్తర్వులు ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం రెండు పోర్టుల పరిధిని చెరి 15 కిలోమీటర్లకు పరిమితం చేశారు. గతంలో రామాయపట్నం నాన్-మేజర్ పోర్టు పరిధిని సముద్ర తీరం వెంబడి ఏకంగా 51 కిలోమీటర్ల మేర విస్తరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఇంత పెద్ద పరిధి అవసరం లేదని భావించిన ప్రస్తుత ప్రభుత్వం, దానిని కేవలం 15 కిలోమీటర్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే విధంగా కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం పోర్టు పరిధిని కూడా గతంలో సముద్ర తీరం వెంబడి 64 కిలోమీటర్ల మేర నోటిఫై చేశారు. తాజా ఉత్తర్వుల ప్రకారం ఈ విస్తీర్ణాన్ని కూడా భారీగా తగ్గించి, కేవలం 15 కిలోమీటర్లకే పరిమితం చేశారు. పరిధి తగ్గించడానికి గల ప్రధాన కారణాలు ఒకసారి చూస్తే.. పోర్టుల పరిధి 50 నుండి 64 కిలోమీటర్ల మేర ఉండటం వల్ల ఆయా తీర ప్రాంతాల్లో స్థానిక మత్స్యకారులు వేటాడటానికి, బోట్లు నిలుపుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వారి జీవనోపాధి దెబ్బతినకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పోర్టుల పరిధి ఎక్కువగా ఉంటే ఆ పరిధిలో కొత్తగా ఫిషింగ్ హార్బర్లు, జెట్టీల నిర్మాణానికి సాంకేతిక, చట్టపరమైన ఇబ్బందులు వస్తాయి. ఇప్పుడు పరిధి తగ్గించడం వల్ల తీరప్రాంతంలో ఇతర అభివృద్ధి పనులకు మార్గం సుగమమైంది. ఓడరేవుల నిర్వహణ, భద్రత మరియు పరిపాలన కేవలం పోర్టు అవసరాలకే పరిమితం కావడం వల్ల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పోర్టుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం కలగదని, అదే సమయంలో స్థానిక మత్స్యకార గ్రామాలకు పెద్ద ఊరట లభిస్తుందని తీరప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ పాదయాత్రపై తర్జనభర్జనలు



కడప జూలై 1 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్రలకు ఎప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. ప్రజలతో నేరుగా కలిసే అవకాశాన్ని కల్పించే ఈ విధానాన్ని గతంలో పలువురు నాయకులు విజయవంతంగా ఉపయోగించారు. ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేపట్టే అవకాశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. అధికారాన్ని కోల్పోయిన తర్వాత పార్టీని మళ్లీ ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఆలోచనలో వైసీపీ ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గత ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ శ్రేణులను మరింత చురుకుగా మార్చాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వైసీపీలో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం, భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేయడం వంటి లక్ష్యాలతో పాదయాత్రను ఒక రాజకీయ సాధనంగా పరిశీలిస్తున్నారనే ప్రచారం కొనసాగుతోంది.జగన్ గతంలో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చిందని పార్టీ నాయకులు తరచూ గుర్తుచేస్తుంటారు. ఆ యాత్ర ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకోవడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పార్టీకి బలమైన మద్దతు లభించిందని వారు భావిస్తున్నారు. అదే అనుభవాన్ని మరోసారి ఉపయోగించుకోవచ్చా అనే అంశంపై అంతర్గతంగా చర్చ జరుగుతోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి.ఇటీవల వివిధ జిల్లాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో కూడా సంస్థాగత బలోపేతంపై ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, స్థానిక సమస్యలపై స్పందించడం, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం.అయితే పాదయాత్రపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. పార్టీ నాయకత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వచ్చే వరకు ఇవన్నీ రాజకీయ చర్చలుగానే పరిగణించాల్సి ఉంటుంది. అయినప్పటికీ, అలాంటి కార్యక్రమం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు అధికార కూటమి కూడా ప్రజల్లో తమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా తీసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా వైసీపీ కూడా ప్రజల మధ్య తన ఉనికిని బలంగా చాటుకోవడానికి కొత్త వ్యూహాలు అమలు చేయాల్సిన పరిస్థితి ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. పాదయాత్ర వంటి కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశాన్ని కూడా కల్పిస్తాయని వారు అభిప్రాయపడుతున్నారు.రానున్న ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ కార్యాచరణను ప్రారంభించాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, స్థానిక సమస్యలను గుర్తించడం, పార్టీ బలాన్ని పెంచడం వంటి లక్ష్యాలతో అన్ని పార్టీలు ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ఎలా ఉండబోతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. పాదయాత్రకు సంబంధించి అధికారిక ప్రకటన వస్తుందా లేదా అన్నది రానున్న రోజుల్లో తేలే అవకాశం ఉంది.

# మళ్లీ రియాల్టి జోష్..

అనంతపురం, జూలై 1 బెంగళూరు-హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలోని అనంతపురం, పెనుకొండ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని నెలలుగా స్తబ్దంగా ఉన్న స్థిరాస్తి మార్కెట్ ఈ జూన్ నెలలో మళ్లీ ఊహించని రీతిలో పుంజుకుంది. సార్వత్రిక ఎన్నికల అనంతర పరిణామాలు, పారిశ్రామిక విధానాలపై స్పష్టత రావడంతో పారిశ్రామిక జోన్ల సమీపంలో ల్యాండ్ మార్కెట్ ఒక్కసారిగా క్రయవిక్రయాలతో బిజీగా మారింది. నిన్నటివరకు నిస్తేజంగా కనిపించిన వెంచర్లు, ల్యాండ్ కన్వర్షన్ ప్రాజెక్టులు ఇప్పుడు మదుపరుల రాకతో మళ్లీ పాత వైభవాన్ని సంతరించుకుంటున్నాయి.ఈ మార్కెట్ రికవరీకి ప్రధాన కారణం ఇక్కడి పారిశ్రామిక రంగంలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలేనని జిల్లా పారిశ్రామిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలతో పాటు, కొరియన్ కంపెనీల విస్తరణ, రక్షణ రంగ సంస్థల రాకతో పెనుకొండ, హిందూపూర్, అనంతపురం రూరల్ పరిధిలోని ఇండస్ట్రియల్ హబ్‌లలో కొత్త ప్రాజెక్టులు వేగం పుంజుకున్నాయి. దీంతో ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వస్తున్న పారిశ్రామిక కార్మికులు, టెక్నీషియన్లు, ఉన్నతాధికారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.ఈ ఉద్యోగుల వలసల కారణంగా పెనుకొండ టౌన్ , నేషనల్ హైవేకి ఆనుకుని ఉన్న పరిసర గ్రామాల్లో ఇండ్ల అద్దెలకు పరిమితమైన డిమాండ్ ఏర్పడింది. సింగిల్ బెడ్‌రూమ్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లతో పాటు బ్యాచిలర్ రూమ్‌ల కోసం కంపెనీలు ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకుంటుండటంతో ఇండ్ల యజమానులకు మంచి అద్దెలు లభిస్తున్నాయి. ఇదే సమయంలో, ఇండస్ట్రియల్ జోన్లలో పనిచేసే మధ్యతరగతి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని రియల్టర్లు చిన్న ప్లాట్ల విక్రయాలను ముమ్మరం చేశారు.తక్కువ బడ్జెట్‌లో, సులభ వాయిదాల పద్ధతిలో దొరికే 100 నుంచి 150 చదరపు గజాల ప్లాట్ల కొనుగోళ్లకు ఇక్కడి స్థానిక ఉద్యోగులు, చిన్న వ్యాపారస్తులు విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. డీటీసీపీ అనుమతులున్న వెంచర్లలో శరవేగంగా ప్లాట్లు అమ్ముడవుతుండటంతో, ప్రధాన రహదారుల వెంబడి కొత్త లేఅవుట్ల కసరత్తు మళ్లీ ఊపందుకుంది. బెంగళూరు హైవే కనెక్టివిటీకి తోడు పారిశ్రామిక రంగం ఇస్తున్న ఊపుతో అనంతపురం జిల్లా పారిశ్రామిక బెల్ట్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి రాబోయే రోజుల్లో తిరుగుండదని భావిస్తున్నారు.

# భూమిల దొరికిన బంగారం...
# ఎవరిది... కొత్త పంచాయితీ

వరంగల్, జూలై 1 మనదేశంలో భూములు కొనుగోలు చేసిన వారికే చెందుతాయి. అమ్మిన వాళ్లకు డబ్బులు లభిస్తాయి.. భూములు ఎవరు కొనుగోలు చేసినా.. ఎవరు విక్రయించినా.. శాశ్వత హక్కుదారు మాత్రం ప్రభుత్వమే. అందువల్ల భూమిలో లభించే ప్రతి విలువైన ఖనిజాలు ఇతర వస్తువులు ఏదైనా సరే ప్రభుత్వానికే దక్కాలి. ఒకవేళ భూ యాజమానులు ముందుగా దొరికిన వస్తువులకు సంబంధించి సమాచారాన్ని పోలీసులకు చెబితే అప్పుడు వారికి కొంత వాటా లభిస్తుంది. ఇదంతా ఎందుకు చెప్తున్నామంటే.. జరిగిన స్టోరీ అటువంటిది కాబట్టి..ఉమ్మడి వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోపాకులపాడు గ్రామంలో ఓ ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.. ఈ భూమి రోడ్డు పక్కనే ఉంటుంది. పైగా మెట్ట భూమి. ఇందులో గత నెలలో కూలీలు పనిచేస్తుండగా బంగారం లభించింది. ఆ బంగారం భారీ ఎత్తున ఉందని తెలుస్తోంది. కూలీలకు బంగారం దొరికిన విషయం భూ యజమానికి తెలిసింది. దీంతో ఆయన కూలీలను నిలదీస్తే అసలు విషయం చెప్పారు. దీంతో వారంతా వాటాలు వేసుకున్నారు.ఇక్కడితోనే ఈ విషయం ఆగిపోతే బాగుండేది. కానీ బంగారం దొరికిన విషయం.. వాటాలు వేసుకున్న విషయం గతంలో ఈ భూమి అమ్మిన వ్యక్తికి తెలిసింది. దీంతో ఆయన నేరుగా పోలీసులను సంప్రదించారు. "నేను గతంలో భూమి విక్రయించాను. ఆ భూమిలో ఇప్పుడు బంగారం లభించింది. ఆ బంగారం లో నాక్కూడా వాటా ఇవ్వాలి అంటూ" పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు అసలు విషయాలను మొత్తం బయటపెట్టారు. లోతుగా విచారణ సాగించారు. బంగారాన్ని స్వాధీనం చేసుకునే ప్రక్రియ మొదలుపెట్టారు.వాస్తవానికి ఆ భూములలో లభించిన బంగారం పాత యజమానికి చెందదు. అసలు అతడికి ఆ భూమి మీద ఎటువంటి హక్కులు ఉండవు. కొత్త యజమానికి కూడా ఆ బంగారం మీద అధికారం ఉండదు. ఈ భూమికి శాశ్వత యజమాని ప్రభుత్వమే కాబట్టి.. ప్రభుత్వం మాత్రమే స్వాధీనం చేసుకుంటుంది. పైగా ఈ ప్రాంతంలో గతంలో ఒక పురాతన ఆలయం ఉండేదని.. ఒక సందర్భంలో పురాతన వస్తువులు కూడా లభించాయని ప్రచారంలో ఉంది.ఇప్పుడు లభించిన బంగారం వెనుక వందల, వేల సంవత్సరాల చరిత్ర గనుక ఉంటే కచ్చితంగా పురావస్తు శాఖ రంగంలోకి దిగుతుంది. అప్పుడు ఎవరు ఎంత మొత్తుకున్నా సరే బంగారంలో వాటా ఇవ్వరు. విషయం బయటపడింది కాబట్టి పోలీసులు కూడా దీన్ని సెటిల్ చేసే అవకాశం లేదు. కాబట్టి దొరికిన బంగారం ప్రభుత్వానికి వెళ్తుంది. గతంలో భూమి అమ్మిన యజమాని.. ఇప్పుడు కొనుగోలు చేసిన వ్యక్తి జస్ట్ నిశ్శబ్దంగా ఉండటమే మంచిది. లేకుంటే కేసులు పెట్టి లోపల వేసే ప్రమాదం ఉంది..

## పేదల సేవలో కార్యక్రమంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల



రాజానగరం నియోజకవర్గం, దివాన్ చెరువు గ్రామంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కి గ్రామ కూటమి నేతలు ఆత్మీయ స్వాగతం పలకటం జరిగి, ప్రతీ నెల 1వ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుదవారం దివాన్ చెరువు గ్రామంలో శాసనసభ్యులు బత్తుల, ఎన్డీఏ కూటమి (జనసేన, తెలుగుదేశం, బిజెపి) మరియు ప్రభుత్వ అధికారులతో కలిసి కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్లను నేరుగా లబ్ధిదారులు ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి, వారి కష్టసుఖాలు తెలుసుకొని పెన్షన్లు స్వయంగా అందజేయడం జరిగింది,,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖ పరమైన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నేతలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

# సీబీఎస్ఈలో త్రిభాష విధానం

న్యూఢిల్లీ, జూలై 1, (న్యూస్ పల్స్) జాతీయ విద్యా విధానం 2020 అమలులో భాగంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ( 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త త్రిభాషా విధానాన్ని అమలు చేయనుంది. ఈ మేరకు భాషా విద్యకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థుల్లో బహుభాషా నైపుణ్యాలను పెంపొందించడం, భారతీయ భాషల పట్ల అవగాహన పెంచడం, విద్యను మరింత ఆచరణాత్మకంగా తీర్చిదిద్దడం ఈ విధానం ప్రధాన లక్ష్యమని బోర్డు వెల్లడించింది. కొత్త నిబంధనల ప్రకారం విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. వీటిలో కనీసం రెండు భారతీయ భాషలు తప్పనిసరిగా ఉండాలి. మూడవ భాష భారతీయమైనా లేదా విదేశీ భాషైనా కావచ్చు. అయితే మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలై ఉండాలి. 2026-27 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కొత్త త్రిభాషా విధానం వర్తించదు. వారు ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారమే రెండు భాషలతో తమ విద్యను పూర్తి చేయవచ్చు. అదనంగా మూడవ భాషను తీసుకోవాల్సిన అవసరం లేదు.2026-27లో 9వ తరగతిలో చేరే విద్యార్థులందరూ మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. ఇప్పటికే రెండు భారతీయ భాషలను చదువుతున్న విద్యార్థులు తమ మూడవ భాషగా ఇంగ్లీష్, ఫ్రెంచ్ లేదా ఇతర భాషలను ఎంచుకోవచ్చు. ఒక భారతీయ భాష, ఒక విదేశీ భాష చదువుతున్నవారు మాత్రం మూడవ భాషగా తప్పనిసరిగా మరో భారతీయ భాషను ఎంపిక చేసుకోవాలి. రెండు విదేశీ భాషలను చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక మినహాయింపు కల్పించినప్పటికీ, అదనంగా ఒక భారతీయ భాషను తప్పనిసరిగా నేర్చుకోవాల్సి ఉంటుంది.

మూడవ భాషకు బోర్డు పరీక్ష ఉండదు

9వ తరగతి విద్యార్థులకు మూడవ భాషకు సంబంధించిన మూల్యాంకనం పాఠశాల స్థాయిలోనే నిర్వహించబడుతుంది. 10వ తరగతికి చేరుకున్న తర్వాత కూడా ఆ భాషకు సంబంధించి బోర్డు పరీక్ష ఉండదని స్పష్టం చేసింది. దీనికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, అధ్యయన సామగ్రిని అందించనున్నాయి. ప్రస్తుతం 6, 7, 8వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో 9వ, 10వ తరగతులకు చేరుకున్నప్పుడు త్రిభాషా విధానం పూర్తిగా అమల్లోకి వస్తుంది. 2026-27లో 6వ తరగతి మరియు అంతకంటే తక్కువ తరగతుల విద్యార్థుల కోసం భవిష్యత్తులో మూడవ భాషకు సంబంధించిన బోర్డు పరీక్షను కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపింది.చట్టం-2016 ప్రకారం దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నారు. విదేశాల్లోని పాఠశాలల విద్యార్థులు, విదేశాల నుంచి భారతదేశానికి తిరిగి వచ్చే విద్యార్థులకు మూడవ భారతీయ భాష నుంచి మినహాయింపు ఇవ్వబడుతుంది. అలాగే తల్లిదండ్రుల బదిలీల కారణంగా రాష్ట్రాలు మారిన విద్యార్థులు తమ పాత భాషా విధానాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించింది. అలాగే ఆన్‌లైన్, హైబ్రిడ్ బోధన విధానాలను కూడా ఉపయోగించుకునేందుకు పాఠశాలలకు అనుమతి ఇచ్చింది. విద్యార్థులపై అదనపు పరీక్షల భారం మోపడం తమ ఉద్దేశం కాదని, భారతీయ భాషలతో వారిని అనుసంధానించి బహుభాషా నైపుణ్యాలను పెంపొందించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమనిస్పష్టం చేసింది.

# రెండు రాష్ట్రాలకు కొత్త సీఎంలు

న్యూఢిల్లీ, జూలై 1 భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం మంత్రివర్గంలోనే కాదు.. మొత్తంగా బీజేపీలోనూ సంస్థాగత మార్పులు చేయనుంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల తర్వాత పార్టీలో అత్యంత కీలక చక్రం తిప్పుతున్న జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.ఈ సంస్థాగత మార్పులతో పాటు, కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులను కూడా మార్చాలని పార్టీ అగ్రనాయకత్వం ఒక ఖచ్చితమైన ఆలోచనకు వచ్చినట్లు చెబుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో తలెత్తిన పరిణామాలు, ప్రభుత్వాల ఇమేజ్ డ్యామేజ్ కావడంపై కేంద్ర పెద్దలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాల పనితీరును గాడిలో పెట్టడమే కాకుండా, రాబోయే సవాళ్లను తట్టుకునేలా కొత్త నాయకత్వాన్ని తీసుకురావడమే లక్ష్యంగా ఈ మార్పులు ఉండబోతున్నాయని విశ్లేషిస్తున్నారు.ముఖ్యంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కుటుంబం చుట్టూ ముసురుకున్న భారీ భూ కుంభకోణం పణలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. ఉజ్జయిని పరిసర ప్రాంతాలలో ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు మరియు, రియల్ ఎస్టేట్ సంస్థలు వందలాది ఎకరాల భూస్కామ్‌కు పాల్పడ్డాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఉజ్జయిని భూ వ్యవహారం "మహాకాల్ భూమి దోపిడీ"గా రాజకీయంగా తీవ్ర దుమారం రేపడం, జాతీయ స్థాయిలో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా మారడంతో ముఖ్యమంత్రి మార్పు ఖాయమనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరోవైపు, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పనితీరుపై కూడా అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఆయన హయాంలో పరిపాలనా లోపాలు, వివాదాస్పద నిర్ణయాలు, పార్టీ శ్రేణులతో సమన్వయ లోపం వంటి అంశాలపై జాతీయ నాయకత్వానికి నివేదికలు అందాయి. క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరగకుండా ముందస్తు జాగ్రత్తగా అక్కడ కూడా సమర్థుడైన నాయకుడికి పగ్గాలు అప్పగించాలని మోదీ-షా ద్వయం భావిస్తోంది

## కొలిక్కి వచ్చిన విరాళాల కేసు

లక్నో, జూలై 1, (న్యూస్ పల్స్) అయోధ్య రామ మందిరం విరాళాల దుర్వినియోగంలో నిందితులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ఈ మేరకు పోలీసులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అయోధ్య నయాఘాట్ ప్రధాన శాఖలో దాదాపు నాలుగు గంటల పాటు విచారణ నిర్వహించి కీలక ఆధారాలు సేకరించారు. ఈ కేసుకు సంబంధించి అరెస్టయిన ఎనిమిది మందిలో ఏడుగురి బ్యాంక్ ఖాతాలు ఈ శాఖలోనే ఉండటం విశేషం.శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన ఖాతా కూడా ఇదే శాఖలో ఉంది. ఎనిమిదో నిందితుడి ఖాతా ఫైజాబాద్ ఎస్‌బీఐలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్‌బీఐ మేనేజర్ అనూప్ త్రిపాఠి మాట్లాడుతూ రామాలయ విరాళాల కేసులో అరెస్టయిన ఎనిమిది మంది నిందితుల బ్యాంక్ ఖాతాల వివరాలను పోలీసులు కోరారని, వారికి అవసరమైన మేర సమాచారాన్ని అందించినట్లు తెలిపారు.మూడు నెలల కిందటే రామాలయ విరాళాల లెక్కల్లో అవకతవకలు జరిగే అవకాశం ఉందని, ఎస్‌బీఐ ట్రస్ట్‌తో పాటు అయోధ్య పోలీసులకు ఎవరో సమాచారం ఇచ్చారని.. అయితే ఆ హెచ్చరికను పట్టించుకోలేదని ఎస్‌బీఐకు చెందిన ఓ అధికారి వెల్లడించడం గమనార్హం. కొందరు ట్రస్ట్ అధికారులు హెచ్చరికలు వస్తున్నప్పటికీ అదే సిబ్బందితో నగదు లెక్కింపు చేయించారని తెలిపారు.విరాళాల నగదు లెక్కింపు బాధ్యతను ట్రస్ట్ ఎస్‌బీఐకి అప్పగించినప్పటికీ, కొందరు ట్రస్ట్ అధికారులు తమకు అనుకూలమైన వ్యక్తులను లెక్కింపు బృందంలో చేర్చాలని బ్యాంక్‌పై ఒత్తిడి తీసుకొచ్చినట్లు మరో సీనియర్ బ్యాంక్ అధికారి వెల్లడించారు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అధికారులు నగదు లెక్కింపు విధానంలో కూడా అనేక లోపాలను గుర్తించినట్లు సమాచారం. లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం అధికారులను కూడా నియమించలేదని దర్యాప్తులో తేలింది.జూన్ 26న పోలీసులు నగదు లెక్కింపు బృందానికి చెందిన ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారిలో అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, రామ్‌శంకర్ యాదవ్, మనీష్ యాదవ్, సుభాష్ శ్రీవాస్తవ, అవినాశ్ శుక్లా, రామశంకర్ మిశ్రా, కరుణేష్ పాండే ఉన్నారు. వీరిలో ఏడుగురు ఇళ్లలో సోదాలు నిర్వహించిన పోలీసులు రూ. 79.85 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

# వందేళ్లలో మూడోసారి కరువు...

## జూలై రెండో వారం నుంచి వానలు పడే అవకాశం

న్యూఢిల్లీ, జూలై 1, (న్యూస్ పల్స్) గడిచిన వందేళ్లలో జూన్ నెలలో అత్యల్ప వర్షపాతం నమోదవ్వడం ఇది మూడోసారి. 1927 – 2026 మధ్య 2009లో 87.5 మిల్లీ మీటర్లు, 2014లో 92.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మూడు అత్యల్ప వర్షపాతాలు కూడా ఇరవై ఏళ్లలోనే నమోదవ్వడం విశేషం. ముఖ్యంగా మధ్య భారతదేశంలో వర్షపాతం లోటు అత్యధికంగా 54 శాతం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ లక్షణాలు అన్నీ చూస్తుంటే ఎల్‌నినో పరిస్థితులను చూయిస్తుందని నిపుణులు చెబుతున్నారు.వర్షాకాలం మొదలైనా దేశంలో ఎక్కడా చినుకు జాడే కనిపించలేదు. గత వందేళ్లలో జూన్‌లో ఇంత తక్కువ వర్షపాతం నమోదవ్వడం ఇది మూడోసారి. భారత వాతావరణశాఖ గణాంకాల ప్రకారం జూన్ నెలలో 42 శాతం లోటు వర్షంపాతం నమోదైంది. 1927 – 2026 మధ్య జూన్‌లో ఇంత తక్కువ వర్షపాతం నమోదవ్వడం ఇది మూడోసారి.జూన్ నెలలో దేశవ్యాప్తంగా సాధారణంగా 157.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వాలి. కానీ ఇప్పటి వరకు కేవలం 92.2 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. ఒకవేళ నెలాఖరు రోజున వర్షాలు కురిసినా 100 మిల్లీ మీటర్ల వద్దే ఆగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దాంతో ఈ ఏడాది జూన్ నెలలోనే కరువు ఛాయలు కనిపిస్తున్నాయని, ఎల్‌నినో ప్రభావం అప్పుడే మొదలైందా అని అందరూ అనుకుంటున్నారు.గత శతాబ్దంలో జూన్ నెలలో 92.2 మిల్లీ మీటర్ల కంటే తక్కువ వర్షపాతం రెండు సార్లు నమోదైంది. 2009లో 87.5 మిల్లీ మీటర్లు, 2014లో 92.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ రెండూ కూడా గత 20 ఏళ్లలోనే రావడం గమనార్హం. దీన్ని బట్టి వర్షపాతం ఏటికేడు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ లోటు వర్షపాతం నమోదైనా అత్యధిక లోటు మాత్రం మధ్య భారతదేశంలోనే. మధ్య భారతంలో 54 శాతం లోటు ఉంటే.. తూర్పు, ఈశాన్య భారతంలో 41 శాతం లోటు, వాయువ్య భారతంలో 30 శాతం లోటు, దక్షిణ భారతంలో 28 శాతం లోటు వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. దేశంలోని నాలుగు ప్రధాన ప్రాంతాల్లో ఒకేసారి ఇంత భారీ వర్షాభావం నమోదవడం అరుదైన విషయమని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.ఈ పరిస్థితులకు ఎల్‌నినో ప్రభావమే ప్రధాన కారణమై ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావం మోస్తరు స్థాయికి చేరువవుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడుతున్నాయని అంచనా వేస్తున్నారు. అయితే, భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం జూలై తొలి వారంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో వర్షాభావ పరిస్థితి కొద్దిమేర తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది

# సియాచిన్ క్యాంపులో విద్యుత్ వెలుగులు

శ్రీనగర్, జూలై 1, (న్యూస్ పల్స్) : హిమాలయ పర్వతాలు.. ఇప్పటిదాకా పాకిస్తాన్ మన మీద చేసిన దుర్మార్గాలకు ప్రత్యక్ష ఉదాహరణలుగా నిలిచాయి. పాకిస్తాన్ చేసిన రక్తపాతానికి సజీవ సాక్షంగా కనిపించాయి. అయితే ఇకపై పాకిస్తాన్ మన మీద ఆ స్థాయిలో దూకుడు ప్రదర్శించలేదు. రక్తపాతాన్ని ప్రవహింపజేసే అవకాశం లేదు. ఎందుకంటే భారత్ ఈసారి పాకిస్తాన్ దేశాన్ని కరెంట్ తో కొట్టింది. దిమ్మతిరిగే షాక్ ట్రీట్మెంట్ ఇచ్చింది. ఇక దెబ్బకు మన జోలికి పాకిస్తాన్ రాదు.ఇటీవల పాకిస్తాన్ దేశానికి వెళ్లే నీటి ప్రవాహం విషయంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫలితంగా పాకిస్తాన్ దేశంలో కీలక ప్రాంతాలు ఎడారిగా మారిపోతున్నాయి. ఇది సరిపోదన్నట్టుగా భారత్ పాకిస్తాన్ దేశానికి దిమ్మతిరిగే షాక్ ట్రీట్మెంట్ ఇచ్చింది. మన మీద కయానికి కాలు దువ్వుతూ.. శత్రు దేశాలతో చేతులు కలిపి ఇబ్బంది పడుతూ ఉన్న పాకిస్తాన్ దేశానికి మోడీ దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. ఫలితంగా పాకిస్తాన్ దేశం ఇకపై నిశ్శబ్దంగానే కాదు.. అన్ని మూసుకొని కూర్చుంటుంది.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉండే సియాచిన్ బేస్ క్యాంప్ లో విద్యుత్ కాంతులు ప్రసరిస్తూ ఉంటాయి. ఎందుకంటే గతంలో ఈ ప్రాంతంలో విద్యుత్ ప్రసారానికి డీజిల్ జనరేటర్లు వాడేవారు. ఇది ప్రభుత్వానికి ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం లాగా ఉండేది. పైగా ఈ ప్రాంతం సముద్రమట్టానికి 12 అడుగుల ఎత్తులో ఉండేది. దీనిని కాపాడుకునేందుకు భారత్ ప్రతి ఏడాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ ఉండేది. ఇక్కడ చలి తీవ్రత అధికంగా ఉంటుంది. విద్యుత్ సరఫరా లేకపోవడం.. కమ్యూనికేషన్లకు అత్యంత అవసరం ఏర్పడడంతో ఇక్కడ డీజిల్ జనరేటర్ల ను ఉపయోగించేవారు. గతంలో సోలార్.. ఇతర స్టోరేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే అవి ఆశించినత స్థాయిలో ఫలితాన్ని ఇవ్వలేదు.ఇక ఇటీవల కాలంలో ప్రధానమంత్రి అభివృద్ధి ప్యాకేజీ కింద ఈ ప్రాంతంలో నేషనల్ కరెంట్ గ్రిడ్ తో అనుసంధాదించాలని భావించారు. మొత్తంగా 1925 కోట్ల ఖర్చుతో ద్రాస్ ప్రాంతం నుంచి పదుం వరకు 189 కిలోమీటర్ల మేర 220 కేవీ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్యాంగ్ ప్రాంతం నుంచి డిస్కెట్ వరకు 79 కిలోమీటర్ల పొడవున 220 కె.వి లైన్ నిర్మిస్తున్నారు. ఈ పనులు మొత్తం సెప్టెంబర్ లోపు పూర్తి కాబోతున్నాయి.ఇక్కడ విపరీతంగా మంచు ఉంటుంది. గడ్డకట్టుకొని పోయే చలి ఉండటం వల్ల ఇక్కడ విద్యుత్ సరఫరా కు విపరీతంగా అంతరాయం ఏర్పడుతూ ఉండేది. గ్రిడ్ తో దీనిని అనుసంధానించడం వల్ల ఇకపై ఆ ఇబ్బంది ఉండదు. సైనికులకు వసతి కల్పిస్తారు. వేడినీరు కూడా అందిస్తారు. వైద్య సహాయం సకాలంలో కల్పిస్తారు.

కమ్యూనికేషన్ వ్యవస్థలను సైతం బలోపేతం చేస్తారు. దీనివల్ల పాకిస్తాన్ దేశాన్ని మరింత ఇబ్బంది పట్టేందుకు మన సైన్యానికి అవకాశం ఏర్పడుతుంది. క్లిష్ట పరిస్థితుల్లో సైన్యానికి అన్ని విధాలుగా అన్ని వ్యవస్థలు పనిచేసేందుకు కరెంటు తోడ్పడుతుందని అధికారులు అంటున్నారు.

# టీబీజేపీలో మార్పులు...

హైదరాబాద్, జూలై 1, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నితిన్ నబీన్ చేపట్టిన మూడు రోజుల తెలంగాణ పర్యటన.. రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. బిహార్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో పక్కా ఆర్గనైజర్‌గా, వ్యూహకర్తగా పేరు తెచ్చుకున్న నితిన్ నబీన్ వర్కింగ్ స్టైల్ చాలా భిన్నంగా ఉంటుంది. ఆయన మైకుల ముందు కేవలం ఉపన్యాసాలు దంచే రకం కాదు. క్షేత్రస్థాయి ఇన్‌పుట్స్‌ను నేరుగా బూత్ స్థాయి కార్యకర్తల నుంచి లాగడంలో దిట్ట. పర్యటనలో భాగంగా రంగారెడ్డి రూరల్ కార్యాలయాన్ని, తొమ్మిది జిల్లాల పార్టీ ఆఫీసులను ప్రారంభించిన ఆయన.. హైదరాబాద్ ప్రదర్శన మైదానంలో బూత్ అధ్యక్షులతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. అయితే, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ బీజేపీలో ఉన్న అత్యంత ప్రమాదకరమైన అంతర్గత లొసుగులను ఈ కొత్త బాస్ ఏ మేరకు అర్థం చేసుకున్నారనేది ఇప్పుడు అసలైన ప్రశ్న.తెలంగాణ బీజేపీకి ఉన్న మొదటి , అతిపెద్ద రోగం 'అనైక్యత అంతర్గత గ్రూపులు . ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి ప్రతిపక్షాలను ఢీకొట్టడం కంటే, సొంత పార్టీలోనే ఒకరి కాళ్లు ఒకరు లాక్కోవడానికి నేతలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. పార్టీ ఇంకా పటిష్టం కాకముందే.. ముందు పార్టీని గెలిపించుకుందాం, ఆ తర్వాత పదవుల సంగతి చూద్దాం అనే నిస్వార్థ ధోరణి ఇక్కడి లీడర్లలో శూన్యం. ఎన్నికల్లో ఎంపీ లేదా ఎమ్మెల్యే సీట్లు గెలవగానే.. అప్పుడే తామే భావి ముఖ్యమంత్రులం అన్నట్లుగా నేతలు వ్యవహరిస్తూ, తమ గ్రూపులను పెంచుకుంటూ పోవడం క్షేత్రస్థాయి కార్యకర్తలను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. సీనియర్లు వర్సెస్ వలస నేతల మధ్య సాగుతున్న ఈ కోల్డ్ వార్‌ను నితిన్ నబీన్ తన పర్యటనలో పసిగట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం.శంషాబాద్, నాంపల్లి వేదికలపై నితిన్ నబీన్ గట్టి సందేశాన్నే ఇచ్చారు. దేశం మొదట.. పార్టీ తర్వాత.. స్వార్థం చిట్టచివరన అనే ఆరెస్సెస్ సిద్ధాంతాన్ని ఆయన పదే పదే గుర్తు చేయడం వెనుక.. పదవుల కోసం పాకులాడుతున్న రాష్ట్ర నేతలకు పరోక్షంగా గట్టి వార్నింగ్ ఇచ్చారనేది బహిరంగ రహస్యం. పశ్చిమ బెంగాల్‌లో కమలం ఏ విధంగా క్షేత్రస్థాయి పోరాటాల ద్వారా బీజేపీ బలపడిందో.. తెలంగాణలోనూ అదే ఫార్ములాను అమలు చేయాలని నబీన్ పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే గ్రేటర్ ఎన్నికలను ఆయన ఇందుకు లిట్‌మస్ టెస్ట్‌గా భావిస్తున్నారు. అందుకే గ్రూపు తగాదాలతో కాలక్షేపం చేసే నేతలను కాకుండా, గల్లీల్లో ప్రజల పక్షాన నిలబడే వారికే ఇకపై ప్రాధాన్యత ఉంటుందని తేల్చి చెప్పారు. ఈ పర్యటనలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి ప్రముఖులతో ఆయన సుదీర్ఘంగా మాట్లాడి, ఏ నేత ఏ గ్రూపును ప్రోత్సహిస్తున్నారనే దానిపై పూర్తి నివేదికను సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.ఈ మూడు రోజుల క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత నితిన్ నబీన్ ఢిల్లీ వేదికగా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు సమాచారం. గ్రూపు రాజకీయాలకు తెరదించకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కడం కల్ల అని ఆయన అధిష్టానానికి నివేదించనున్నారు. పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం.. గ్రూపులను ప్రోత్సహించే పెద్ద నేతల రెక్కలు కత్తిరించి, బూత్ స్థాయి ప్రముఖ్‌లకు నేరుగా ఢిల్లీతో కనెక్టివిటీ పెంచేలా సరికొత్త సంఘటనాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. మాట వినని లీడర్లను పక్కన పెట్టడానికైనా వెనకాడబోమనే సంకేతాన్ని నబీన్ తన యాక్షన్ ప్లాన్ ద్వారా చూపించబోతున్నారని అంటున్నారు.

# హాట్‌కేకుల్లా మోకిల లేఅవుట్‌లో ప్లాట్లు

హైదరాబాద్, జూలై 1 హైదరాబాద్ మహానగర పరిధిలో రియల్ ఎస్టేట్ జోరందుకుంది. ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉన్న ప్రాంతాలకు డిమాండ్ ఏమాత్రం తగ్గలేదని తాజా హెచ్ఎండీఏ ప్లాట్ల వేలం స్పష్టం చేసింది. హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసిన మోకిల లేఅవుట్‌లో ప్లాట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం సర్వే నంబరు 96/ఎ పరిధిలో మొత్తం 100 ప్లాట్ల విక్రయానికి హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రెండు విడతల్లో నిర్వహించిన ఈ–వేలంలో ఉంచిన 50 ప్లాట్లూ పూర్తిగా విక్రయమయ్యాయి. మార్కెట్ వర్గాల అంచనాలను మించి కొనుగోలుదారులు ఈ వేలంలో పోటీ పడటం విశేషం.మోకిల ప్రాంతం గచ్చిబౌలి, కోకాపేట, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ హబ్‌లకు అతి సమీపంలో ఉండటంతో ఇక్కడి భూములకు భారీ డిమాండ్ ఏర్పడింది. 300 నుంచి 500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్లాట్లను కొనుగోలు చేసేందుకు ఐటీ ఉద్యోగులు, ప్రముఖ స్థిరాస్తి వ్యాపారులు, ఎన్ఆర్ఐలు భారీగా ఆసక్తి చూపించారు. హెచ్ఎండీఏ ఈ ప్లాట్లకు కనీస ధరగా చదరపు గజానికి రూ.50 వేలుగా నిర్ణయించింది. అలాగే ఒక్కో ప్లాట్‌కు దరావత్తు కింద రూ.5 లక్షలు ఫిక్స్ చేసింది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడి, ధరలు ఆకాశాన్నంటుతాయనే నమ్మకంతో ఇన్వెస్టర్లు పోటీపడి మరీ ప్లాట్లను చేజిక్కించుకున్నారు.గతంలో మోకిల లేఅవుట్‌లో జరిగిన 100 ప్లాట్ల వేలంలో చదరపు గజం గరిష్టంగా రూ.లక్ష పలకగా, కనిష్టంగా రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు ధర పలికింది. అయితే.. ఆ సమయంలో కొందరు నకిలీ కొనుగోలుదారులు ఉద్దేశపూర్వకంగా రేట్లు పెంచేసి కృత్రిమ డిమాండ్‌ను సృష్టించారు. తీరా వేలం ముగిశాక, నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన మిగతా సొమ్మును చెల్లించకుండా చేతులెత్తేశారు. ఈ వ్యవహారం అధికారుల దృష్టికి రావడంతో ఆయా ప్లాట్ల కేటాయింపులను రద్దు చేశారు.ఈ తరహా మోసాలకు, కృత్రిమ ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయడానికి హెచ్ఎండీఏ ఈసారి పక్కా వ్యూహంతో ముందడుగు వేసింది. అందులో భాగంగానే దరావత్తు మొత్తాన్ని భారీగా పెంచింది. దీనివల్ల కేవలం నిజమైన, ఆర్థిక స్థోమత కలిగిన కొనుగోలుదారులు మాత్రమే వేలంలో పాల్గొన్నారు. సోమవారం నాటి వేలం విజయవంతం కావడంతో.. నేడు నిర్వహించబోయే మిగిలిన 50 ప్లాట్ల వేలంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ రెండో విడతకు సంబంధించిన గరిష్ఠ ధరను అధికారులు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు.

రెండు రోజుల క్రితమే మేడిపల్లిలో హెచ్ఎండీఏ వేలం వేసిన 68 ప్లాట్లలో 63 ప్లాట్లు విజయవంతంగా అమ్ముడయ్యాయి. ఇప్పుడు మోకిలలోనూ అదే స్థాయి డిమాండ్ కనిపించడంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించిందనే అంచనాలను పెట్టుబడిదారులు తిప్పికొట్టారు. మోకిల వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే నగరంలోని ఇతర కీలక ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను విక్రయించడానికి హెచ్ఎండీఏ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే రోజుల్లో చందానగర్, బైరాగిగూడ, నార్సింగి, బౌరంపేట్, సూరారం, పీర్జాదిగూడ ప్రాంతాల్లోని హెచ్ఎండీఏ భూములను ఈ–వేలం ద్వారా విక్రయించనున్నారు.

# 3 నెలల పాటు వన్ వే...

హైదరాబాద్, జూలై 1 హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. విశ్వనగరంగా ఎదుగుతున్న క్రమంలో జనాభా పెరిగిపోవడం, వారికి అనుగుణంగా వాహనాల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ఎన్నో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, స్కైవేలు నిర్మిస్తున్నారు. నగరంలో ట్రాఫిక్‌ను తగ్గించేందుకు కావాల్సిన అన్ని చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు ఆ రోడ్డును అధికారులు 3 నెలల పాటు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి–డీఎల్ఎఫ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలో ప్రయాణించే వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. ట్రిపుల్ఐటీ జంక్షన్ ఫ్లైఓవర్ పనుల కారణంగా 90 రోజుల పాటు ఆ రోడ్డు మూసివేయనున్నట్లు వెల్లడించారు. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మల్టీ లెవల్ ఫ్లైఓవర్.. అండర్‌పాస్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండగా.. ఆ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు.. డీఎల్ఎఫ్ గేట్ నంబర్ 1 నుంచి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ఉన్న రోడ్డును పూర్తిగా మూసివేయనున్నారు. 3 నెలల పాటు ఆ రోడ్డు మూసి ఉంటుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు.ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కనీసం ఒక సంవత్సరం సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం కీలకమైన పిల్లర్ల నిర్మాణం, గడ్డర్ల అమరిక పనుల కోసం 90 రోజుల పాటు ఈ రోడ్డును మూసివేయాల్సి వస్తోందని తెలిపారు. పనులు జరిగే సమయంలో అప్పుడప్పుడు కొంత మార్గాన్ని తెరిచే అవకాశం ఉన్నప్పటికీ.. ట్రాఫిక్ జామ్‌లు కాకుండా ఉండేందుకు ఐటీ ఉద్యోగులు, నగరవాసులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరారు. అయితే ఈ మార్గంలో ఉన్న ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఉద్యోగుల కోసం కొన్ని మినహాయింపులు ఇచ్చారు. నాన్ ఎస్ఈజెడ్ గేట్ ద్వారా టీసీఎస్ ఉద్యోగులు రాకపోకలు సాగించేందుకు అనుమతి ఇచ్చారు.ఈ క్రమంలోనే రోడ్డు మూసివేత నేపథ్యంలో ఆ మార్గంలో వాహనాలు మళ్లించేందుకు సంబంధించి సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టమైన గైడ్‌లైన్స్ ప్రకటించారు. మొదటి రూట్ ప్రకారం.. రాడిసన్ హోటల్ నుంచి డీఎల్ఎఫ్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను కేవలం డీఎల్ఎఫ్ గేట్ నంబర్ 1 వరకు మాత్రమే అనుమతిస్తారు. అక్కడి నుంచి గచ్చిబౌలి జంక్షన్ వైపు వెళ్లి.. అక్కడ కుడి మలుపు తీసుకుని ఇందిరానగర్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్‌కు చేరుకోవచ్చు.రెండో రూట్ ప్రకారం.. లింగంపల్లి నుంచి వచ్చి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీదుగా డీఎల్ఎఫ్ బిల్డింగ్ లేదా రాడిసన్ హోటల్ జంక్షన్ వైపు వెళ్లే వాహనాలను గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ వద్ద మళ్లిస్తారు. ట్రిపుల్ ఐటీ జంక్షన్ మీదుగా గచ్చిబౌలి జంక్షన్ చేరుకుని.. అక్కడ ఎడమ మలుపు తీసుకుని రాడిసన్ జంక్షన్ మీదుగా తిరిగి ఎడమ మలుపు తీసుకుని డీఎల్ఎఫ్ రోడ్డుకు చేరుకోవాలని సూచించారు. ఐటీ ఉద్యోగుల ప్రయాణం సురక్షితంగా, సాఫీగా సాగేందుకు వాహనదారులు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# మాల్స్, లాడ్జీలకు నోటీసులు

హైదరాబాద్, జూలై 1 షాపింగ్ మాల్స్, హోటళ్లు, లాడ్జీలు, పీజీ హాస్టళ్లలో రహస్య కెమెరాల ఏర్పాటు వల్ల మహిళల గోప్యతకు ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సీక్రెట్ కెమెరాలను గుర్తించే యాంటీ స్పై డిటెక్టర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే నగరంలోని 100కుపైగా ప్రముఖ మాల్స్, లాడ్జీల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు అమలు చేయకపోతే సంబంధిత సంస్థలను సీజ్ చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.త ఏడాది గచ్చిబౌలిలోని ఓ మహిళల పీజీ హాస్టల్ వాష్‌రూమ్‌లో గీజర్ వెనుక రహస్య కెమెరా బయటపడింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమీర్‌పేటలోని ఓ ప్రముఖ వస్త్ర దుకాణం ట్రయల్‌రూమ్‌లోని హుక్‌లో సీక్రెట్ కెమెరా గుర్తించారు. ఈ ఘటనలు ఆందోళన కలిగించడంతో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలకు దిగారు. ప్రతి వారం తనిఖీలు తప్పనిసరి కొత్త నిబంధనల ప్రకారం ప్రతి మాల్, హోటల్, లాడ్జీ, పీజీ హాస్టల్‌లో తప్పనిసరిగా కస్టమర్ సేఫ్టీ ఇన్‌చార్జ్‌ను నియమించాలి. ఆయన ఆధ్వర్యంలో ప్రతి వారం యాంటీ స్పై డిటెక్టర్లతో ట్రయల్‌రూమ్లు, వాష్‌రూమ్లు, టాయిలెట్లు, లాడ్జీల గదులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. తనిఖీల వివరాలను ప్రత్యేక రికార్డులో నమోదు చేసి భద్రపరచాలి. హౌస్‌కీపింగ్‌తో పాటు ఇతర సిబ్బంది నేపథ్యాన్ని పూర్తిగా పరిశీలించాలని పోలీసులు సూచించారు. సున్నితమైన ప్రాంతాల్లో పనిచేసే సిబ్బందిపై నిరంతరం నిఘా ఉంచాలని, అనుమానాస్పద వస్తువులు లేదా రంధ్రాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో సీక్రెట్ కెమెరా లేదా అనుమానాస్పద పరికరం కనిపిస్తే దాన్ని తాకకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు మరింత భరోసా యాంటీ స్పై డిటెక్టర్లతో సాధారణ కంటికి కనిపించని సూక్ష్మ కెమెరాలను కూడా ఇన్‌ఫ్రారెడ్ కిరణాల సాయంతో గుర్తించే అవకాశం ఉంటుంది. దీనివల్ల మహిళల గోప్యతకు భంగం కలిగించే ఘటనలను ముందుగానే అడ్డుకునే వీలుంటుందని పోలీసులు తెలిపారు.

నిబంధనలు అమలు చేస్తే నిర్వాహకుల్లో బాధ్యత పెరుగుతుందని, సిబ్బంది అక్రమాలకు పాల్పడే అవకాశాలు తగ్గుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

రానున్న రోజుల్లో మాల్స్, హోటళ్లు, లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# కూకట్పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్ కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అమీన్పూర్లోని ఓ హోటల్లో మూసాపేట్కు చెందిన లక్ష్మీ (50) ఉద్యోగం చేస్తోంది. బుధవారం ఆమె బైక్పై విధులకు వెళ్తుండగా, కూకట్పల్లి పోలీసు స్టేషన్ ముందే ఒక కాలేజీ బస్సు ఆమె బైక్ను ఢీకొట్టింది. దీంతో లక్ష్మీ కింద పడిపోగా, ఆమెపై నుంచి బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.

# ఇక వారం వారం ప్రాక్టికల్స్..

వరంగల్, జూలై 1 ఇంటర్ విద్యార్థులకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సంబంధించి కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటి నుంచి ప్రతీ వారం కాలేజీల్లో విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు కేవలం బట్టీ పట్టి మార్కులు సాధిస్తుండగా.. వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా పెంచాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక ప్రతీ కాలేజీలు ల్యాబ్‌ల ఏర్పాటు తప్పనిసరి అని సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమూల మార్పులు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు సెకండియర్‌లోనే ప్రాక్టికల్స్ ఉండగా.. ఈ 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రతీ వారం.. ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. కేవలం పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులు థియరీ మాత్రమే నేర్చుకుంటారని.. కానీ ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ చేస్తేనే వారు ఒక అంశాన్ని ప్రాక్టికల్‌గా అర్థం చేసుకుంటారని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ప్రతీ కాలేజీలో తప్పనిసరిగా ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.కేవలం పుస్తకాల్లోని బొమ్మలు చూసి ఇంటర్ విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటే సరిపోదని.. కనీసం వారానికి 2 రోజులు ల్యాబ్‌కు వెళ్లి ప్రాక్టికల్స్ చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల్లో ల్యాబ్ ప్రాక్టికల్స్ చేయించకుండా కేవలం థియరీ పాఠాలు చెప్పి.. డైరెక్ట్‌గా ఫైనల్ పరీక్షల్లో ప్రాక్టికల్స్‌ను మేనేజ్ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కొత్త మార్పులకు సంబంధించి.. ఇంటర్ బోర్డు అధికారులు త్వరలోనే గైడ్‌లైన్స్‌ను విడుదల చేయనున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో 3,339 ఇంటర్ కాలేజీల్లో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా.. వారిలో దాదాపు 7 లక్షల మంది ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపులు చదువుతున్నారు.థియరీ క్లాసులో నేర్చుకున్న అంశాలను అదే వారం ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ చేసేలా కొత్త షెడ్యూల్ తయారు చేయనున్నారు. వారానికి 2 లేదా అంతకంటే ఎక్కువ రోజులు ల్యాబ్ సెషన్లు ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో బట్టీ విధానం పోయి.. సబ్జెక్టుపై అవగాహన వస్తుందని పేర్కొంటున్నారు. ఈ నిర్ణయంతో సబ్జెక్టుపై విద్యార్థులకు పట్టు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం ఇంటర్ మార్కులకే కాకుండా.. నేషనల్ లెవల్ ఎంట్రెన్స్ టెస్టులు అయిన.. నీట్, జేఈఈ వంటి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు.ఇక ఇంటర్ కాలేజీలు రూల్స్ పాటిస్తున్నాయా అని తెలుసుకునేందుకు అధికారులు టెక్నాలజీని ఉపయోగించనున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని ఇంటర్ కాలేజీల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను ఇప్పటికే ఇంటర్ బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో లింక్ చేశారు. షెడ్యూల్ ప్రకారం ప్రాక్టికల్స్ జరుగుతున్నాయా.. విద్యార్థులు ప్రాక్టికల్స్ చేస్తున్నారా అనే అంశాలను బోర్డు అధికారులు మానిటర్ చేయనున్నారు. ఒకవేళ ప్రాక్టికల్స్ చేయించకపోతే సంబంధిత కాలేజీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా బోర్డు రెడీ అవుతోంది.

# రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి




చిట్వేలి. : రైల్వే కోడూరులో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. రైల్వే కోడూరు సిపిఎం పార్టీ ఆఫీసులో వారు మాట్లాడుతూ కోడూరు - వెంకటగిరి రోడ్డును పూర్తి చేస్తామని మైసూరా వారి పల్లి గ్రామ సభలో ఏడాది క్రితం డిప్యూటీ సీఎం ప్రకటించి కనీసం అమలు చేయలేదన్నారు. పండ్లకు ప్రసిద్ధి చెందిన అప్ప జ్యూస్ ఫ్యాక్టరీ ప్రభుత్వ ఆధ్వర్యంలో తెరిపించాలని, మామిడికాయ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. అధికంగా పండ్ల తోటలు పెంచుతున్న రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. కోడూరు రైల్వే అండర్ బ్రిడ్జి, రెడ్డివారి పల్లి బ్రిడ్జి నిర్మాణం పనులు గత ఐదు సంవత్సరాలుగా నత్తనడక నడుస్తున్నాయని, ప్రారంభోత్సవానికి నోచుకోలేదని వాటి నిర్మాణాలు పూర్తిచేసి ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఓబిలి. పెంచలయ్య, పి. జాన్ ప్రసాద్, పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలం బోయపాలెం వద్ద ఘోర ప్రమాదం:

# నలుగురు సజీవ దహనం





ప్రత్తిపాడు ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున అత్యంత విషాదకర ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్తిపాడు మండల పరిధిలోని తుమ్మలపాలెం పంచాయతీ లిమిట్స్, బోయపాలెం వద్ద జరిగిన ఈ ప్రమాదంలో రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొని ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ప్రమాదం జరిగిందిలా..స్థానికులు మరియు వాహనదారుల కథనం ప్రకారం.. చిలకలూరిపేట నుండి గుంటూరు వైపు (ంఖ 39 చిఈ 1959) నెంబరు గల లారీ వెళ్తోంది. ఈ క్రమంలో బోయపాలెం వద్ద రోడ్డు మధ్యలో డీజిల్ అయిపోయి ప్రమాదకరంగా ఆగి ఉన్న లారీ (ంఖ 07 ుఅ 8679)ని గమనించిన డ్రైవర్, దానిని తప్పించబోయాడు. సదరు ఆగి ఉన్న లారీ నిర్వాహకులు ఎలాంటి ప్రమాద హెచ్చరిక (ఇండికేషన్) బోర్డులు పెట్టకపోవడంతో, వేగంగా వస్తున్న లారీ ఒక్కసారిగా డివైడర్‌ను బలంగా ఢీకొట్టి అవతలి రోడ్డుపైకి దూసుకెళ్లింది.అదే సమయంలో గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళ్తున్న మరో లారీ (ంఖ 02 ుఇ 2679)ని ఈ లారీ ఎదురెదురుగా ఢీకొట్టింది. తీవ్రమైన ఘర్షణ కారణంగా రెండు వాహనాల్లో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి."కాపాడండి అన్న.. పిల్లలున్నారు" - డ్రైవర్ ఆర్తనాదాలుప్రమాదం జరిగిన వెంటనే లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన ఒక డ్రైవర్.. "అన్నా కాపాడండి.. మంటలు ఆర్పండి.. నాకు పిల్లలున్నారు అన్నా" అంటూ పెట్టిన ఆర్తనాదాలు అక్కడున్న వారిని కలచివేసాయి. స్థానికులు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు తీవ్రంగా వ్యాపించడంతో ఏమీ చేయలేకపోయారు. ఫైర్ ఇంజన్, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోవడంలో ఆలస్యం కావడంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, క్యాబిన్లలో ఉన్నవారు సజీవ దహనమయ్యారని స్థానిక వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది.స్తంభించిన ట్రాఫిక్ - సర్వీస్ రోడ్డుకు మళ్లింపుజాతీయ రహదారిపై రెండు లారీలు తగలబడిపోవడంతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను సర్వీస్ రోడ్డు గుండా మళ్లించారు.

# రాజగోపాల్ రెడ్డి అలక..

# ముందుకు సాగని విస్తరణం...

నల్గొండ, జూలై 1, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రెండ్రోజుల క్రితం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గైర్హాజరు కావడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటుతున్నా.. కేబినెట్ విస్తరణ జరగకపోవటంపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవి ఇవ్వకుండా.. జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఆయన ఈ సభకు దూరంగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే కుల సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం వంటి సవాళ్ల కారణంగానే కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు.కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేలు, ఆశావాహులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. నల్గొండ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరుకాకపోవడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది. తన సోదరుడు, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వయంగా సభ నిర్వహించినా.. రాజగోపాల్ రెడ్డి మాత్రం దూరంగా ఉన్నారు. కేబినెట్ విస్తరణలో జరుగుతున్న జాప్యమే ఆయన గైర్హాజరుకు ప్రధాన కారణమనే టాక్ వినిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు ముగుస్తున్నా, ఈ ఏడాది డిసెంబర్ నాటికి మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోబోతున్నా.. ఇప్పటికీ మంత్రివర్గంలో రెండు స్థానాలు ఖాళీగానే ఉన్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంప్రదించి హైకమాండ్ దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కదలిక లేదు. సాధారణంగా ప్రభుత్వం సగం పదవీకాలం ముగించుకున్న తర్వాత పనితీరును సమీక్షించి, డిసెంబర్ నాటికి విస్తరణతో పాటు కేబినెట్ పునర్వ్యవస్థీకరణ కూడా చేపట్టే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం కొన్ని రంగాల్లో ప్రభుత్వ పనితీరుపై హైకమాండ్ పూర్తిగా సంతృప్తిగా లేనందున.. అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని ఎన్నికల సమయంలో పార్టీ అధిష్ఠానం హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఆ హామీ నిలబెట్టుకోలేదు.
దీంతో మునుగోడు నియోజకవర్గంలోని ఆయన మద్దతుదారులు, అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మూడు మంత్రి పదవులు కేటాయించినప్పుడు.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు కూడా మూడు పదవులు ఇవ్వటంలో తప్పులేదని వారు వాదిస్తున్నారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు మంత్రివర్గంలో ఉండటంపై ఎలాంటి అభ్యంతరం ఉండకూడదని అంటున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ పార్టీకి చాలా సేవలు చేశారని ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అంటున్నారు.
మరోవైపు కేబినెట్ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ చేపడితే కొత్త సమస్యలు వస్తాయనే భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కుల సమీకరణాలు, సామాజిక న్యాయం, ప్రాంతీయ ప్రాతినిధ్యం, సీనియారిటీ వంటి అనేక అంశాలను సమతుల్యం చేయడం ముఖ్యమంత్రి ముందున్న అతి పెద్ద సవాల్. అందుకే ఇంకా కేబినెట్ విస్తరణ చేపట్టడం లేదనే టాక్ వినిపిస్తోంది.

ఈ సుదీర్ఘ నిరీక్షణతో విసిగిపోయినందునే.. తన సోదరుడు వెంకట్ రెడ్డి స్వయంగా నిర్వహించిన సభ అయినప్పటికీ రాజగోపాల్ రెడ్డి నల్గొండ మీటింగ్‌కు దూరంగా ఉండి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇక సభ రోజున రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలపడానికి సిద్ధమైన ఆయన అనుచరులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ వరుస పరిణామాలన్నీ గమనిస్తుంటే.. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత అసంతృప్తి పెరుగుతోందని దీనివల్ల తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ వాయిదా పడుతూ వస్తోందని రాజకీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# మంత్రుల మధ్య కోల్డ్ వార్...

హైదరాబాద్, జూలై 1, రాష్ట్రానికి సంబంధించి పరిపాలన సాగించే సచివాలయంలో అందరి మంత్రులకు.. అధికారులకు పేషీలు ఉంటాయి. ముఖ్యమంత్రికి విశాలవంతమైన ఛాంబర్ ఉంటుంది. దానికి తోడు అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ ఉంటుంది. దానిద్వారా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్.. ఇతరత్రా అంశాలను చర్చిస్తారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇది కొనసాగుతోంది. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు కేవలం కేవలం ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారానే ఈ వ్యవహారాలను సాగించేవారు.కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. నాడు ప్రగతిభవన్లో.. ఆ తర్వాత కొత్త సచివాలయంలో కేసీఆర్ ఈ సదుపాయాన్ని కల్పించుకున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నాటి కెసిఆర్ మాదిరిగానే అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ నుంచి వివిధ రకాల వ్యవహారాలు సాగిస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలను దీని ద్వారానే పరిశీలిస్తున్నారు. ఈ ఎల్ఈడి స్క్రీన్ ద్వారానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఇటీవల మహిళా సంఘాల నేతలతో ముఖ్యమంత్రి ఇలానే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు..ముఖ్యమంత్రి వరకైతే పెద్దగా ఇబ్బంది లేదు. కానీ తెలంగాణ సచివాలయంలో ఇద్దరు మంత్రులు ముఖ్యమంత్రి స్థాయిలోనే సదుపాయాలు కోరుకుంటున్నారు. ఈ విషయం భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా వింగ్ ద్వారా బయటికి వచ్చింది. ఇది ఆరోపణ లేదా వాస్తవంగా జరిగిందేనా అనే విషయాలను పక్కన పెడితే.. మొత్తానికి అయితే ఆ ఇద్దరు మంత్రుల వ్యవహారం రచ్చ రచ్చ అవుతోంది. ఆ ఇద్దరు మంత్రులు తమకు సొంతంగా ఎల్ఈడి స్క్రీన్లు కావాలని.. ముఖ్యమంత్రి స్థాయిలోనే తమకు సదుపాయాలు కల్పించాలని కోరారు.వాస్తవానికి ఆ మంత్రుల ఛాంబర్ లో ఎల్ఈడి టీవీలు ఉన్నాయి. ఇతర మంత్రులు కూడా అటువంటి టీవీల ద్వారానే తమ శాఖలకు సంబంధించిన వ్యవహారాలు కొనసాగిస్తున్నారు. కానీ ఈ ఇద్దరు మంత్రులు మాత్రం భిన్నంగా వ్యవహరించడం మొదలుపెట్టారు. ముఖ్యమంత్రి స్థాయిలోనే తమకు కూడా అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్లు ఉండాలని.. సదుపాయాలు కూడా కల్పించాలని ఒత్తిడి తీసుకురావడంతో.. అధికారులకు తప్పలేదు. తట్టుకోలేక ఆ ఇద్దరు మంత్రులకు కూడా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వీటికోసం భారీగానే ఖర్చుపెట్టినట్టు తెలుస్తోంది. అయితే ఇంత ఖర్చు పెట్టి ఆ స్థాయిలో సదుపాయాలు ఏర్పాటు చేస్తే.. ఆ మంత్రులు వాటి ద్వారా సాగించే వ్యవహారాలు కూడా అంతంత మాత్రమేనని తెలుస్తోంది. ముఖ్యమంత్రి స్థాయిలో సదుపాయాలు కోరుకున్న ఆ మంత్రులు.. భవిష్యత్తు కాలంలో ఏం చేస్తారో తెలియడం లేదని సచివాలయ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.

## ఎండలు తగ్గే వరకు ఓసీపీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలి

### -ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్



కమాన్ పూర్ వేసవి తీవ్రత, అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్య రక్షణార్థం ఎండలు తగ్గే వరకు మజ్జిగ ప్యాకెట్ల సరఫరాను కొనసాగించాలని సింగరేణి కోల్మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతి పత్రం సింగరేణి ఆర్జి3 ఓసి1 గని మేనేజరు రావుల పాపయ్యకు గని కార్మికులతో కలిసి సమర్పించారు. నిబంధనల ప్రకారం ఓసీపీలలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ సమయం ముగిసినప్పటికీ, ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యం, సంక్షేమం కోసం యాజమాన్యం తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి కొంగుబంగారం లాంటిదని, కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం యాజమాన్య బాధ్యత అని గడ్డం తిరుపతి యాదవ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఐఎన్టియుసి గని పిట్ కార్యదర్శి తోకల ప్రవీణ్ రెడ్డి, నాయకులు యం.ప్రభాకర్ రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, సాతిని నాగరాజు, పాసర్తి రాజన్న, మహమ్మద్ రఫీ, రమేష్ లతోపాటు గని ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ తమ్ముడు కూతురు పెళ్లిలోమాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జులై 1 (ప్రజాబలం)** మర్పల్లి మండలంవికారాబాద్ జిల్లా: పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ తమ్ముడు కూతురు పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నూతనంగా జతపరచబడిన వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో నిండు నూరేళ్లు హ్యాపీ జర్నీ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు అక్షింతలతో ఆశీర్వదించి నట్లుతెలిపారు మా ఆహ్వానాన్ని ప్రేమించి పెళ్లి కార్యానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియపరుస్తున్నాము అని పట్లూర్ మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ తెలిపారు

## ఎస్బీఐ కూకట్పల్లి శాఖలో ఘనంగా 71వ ఫార్మేషన్ డే వేడుకలు




**కూకట్పల్లి, జూలై 01: ప్రజాబలం ప్రతినిధి** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 1955 వ 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని 71 లో అడుగుపెట్టిన సందర్భంగా పూర్తి చేసుకున్న కూకట్పల్లి ఎస్బీఐ (టెంపుల్ బస్టాండ్ ) బ్రాంచ్ లో సిబ్బంది కస్టమర్స్ తో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కుబేర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బ్యాంక్ లో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో కస్టమర్లకు ఉచితంగా బీపీ, షుగర్ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం రవీంద్ర భారతి పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కుబేర్ గౌడ్ మాట్లాడుతూ బ్యాంక్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకుని ప్రతి ఒక్కరు పొదుపు అలవర్చుకోవాలని కోవాలని, 10 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధిని యోజన పథకం ద్వారా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, వెల్త్ మేనేజర్ గౌరీష్, సర్వీస్ మేనేజర్ రోజా, రవీంద్ర భారతి పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## మర్పల్లి సయ్యద్ పటేల్ జాతరలో పాల్గొన్న మహమ్మద్ గౌసో ద్దీన్, నారాయణరెడ్డి




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 1(ప్రజాబలం)** మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా: మర్పల్లి సయ్యద్ పటేల్ జాతరలో పాల్గొని టెంకాయ కొట్టి ఆశీర్వాదాలు తీసుకుంటున్న మిత్రులు సయ్యద్ పటేల్ ఆశీర్వాదాలు మండలం పైన మా గ్రామం పైన మా కుటుంబాల పైన అందరి పైన ఆయన ఆశీర్వాదాలు ఉండాలని సయ్యద్ పటేల్ సన్నిధిలో ప్రశాంతత ఆనందం సంతోషం ఉంటుందని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ గౌసోద్దీన్, నారాయణరెడ్డి, తెలిపారు

## ఖమ్మం పోలీసులకు చిక్కిన అంతర్రాష్ట్ర దొంగ రూ.32 లక్షల విలువైన బంగారు ఆభరణాల స్వాధీనం



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై01 ప్రజాబలం:**ఖమ్మం పట్టణ పోలీసులు వివిధ ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.32 లక్షల విలువైన 32 తులాల బంగారు ఆభరణాలు, రూ.40 వేల విలువైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని నెలలుగా రాత్రివేళ తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఖమ్మం నగరంలోని కిన్నెర హోటల్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ వద్ద టూ టౌన్, సీసీఎస్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న మధిర మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన సెంట్రింగ్ వర్కర్ కంబంపాటి ఏసోబు అలియాస్ కందుల సురేష్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు.



విచారణలో నిందితుడు గత కొంతకాలంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు, పలుమార్లు జైలు శిక్షలు అనుభవించినట్లు వెల్లడైంది. ఇతనిపై ఇప్పటికే 22 చోరీ కేసులు నమోదై ఉన్నాయని ఏసీపీ తెలిపారు. గత ఏడాది నుంచి వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో పలు దొంగతనాలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను వెల్లడించిన సమావేశంలో సీఐలు కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి ప్రతినిధి జూలై01 ప్రజాబలం:**సత్తుపల్లి మండలం రామగోవిందాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి వంటగది, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.

అనంతరం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తోట రాజేష్ బాబు, గ్రామ నాయకులు మందపాటి నరేందర్ రెడ్డి, ప్రవీణ్, కొత్తూరు గ్రామ ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకులు

తుగ్గలి  పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మండల పరిధిలోని గల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం రోజున పంపిణీ చేశారు.మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామం నందు ఉప్పర్లపల్లి సొసైటీ అధ్యక్షులు అప్పా వేణు,విద్యా కమిటీ చైర్మన్ టైలర్ కంబగిరి లు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా జొన్నగిరి గ్రామంలో బాలిమేని నెట్టికల్లు మరణించడంతో వారి భార్య అయిన బాలిమేని గంగమ్మ కు నెల రోజులలోనే స్లాబ్ పింఛన్ మంజూరు కావడంతో గ్రామ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఓబులేసు, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,జయరాముడు, లక్ష్మణ స్వామి,హోటల్ మల్లి లు ఆమెకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. అదేవిధంగా మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామం నందు శాసనసభ్యులు కేఈ శామ్ బాబు ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకులు ప్రతాప్ యాదవ్ లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయ ఉద్యోగులతో కలిసి లబ్ధిదారులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.

## రేవంత్ పాలనలో ఉప్పల్ కు అభివృద్ధి వరాలు మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ పెద్ద చెరువు అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. చెరువు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్, మౌలిక వసతుల పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉప్పల్, నాచారం హెచ్ఎంటీ, కాప్రా, రామంతపూర్ పెద్ద చెరువుల అభివృద్ధికి తొలి దశలో రూ.104 కోట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. రెండో దశలో ఉప్పల్ నియోజక వర్గంలోని మిగిలిన చెరువులను అభివృద్ధి చేపట్టనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ.40 కోట్లు, ఉప్పల్?నారపల్లి ఎలివేటెడ్ కారిడార్కు వేగం, అలాగే డ్రైనేజీ, కల్వర్టులు, రోడ్ల అభివృద్ధితో ఉప్పల్ రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు.  పదేళ్ల తర్వాత మళ్లీ ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

అడిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజక వర్గానికి నిధులుకేటయిస్తున్నారని స్వయంగా ఉప్పల్ నియోజక బీఆర్ఎస్ శాసన సభ్యులు బరిరంగంగా ఒప్పుకోవడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంది ఆగిరెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, గన్నారం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు ఓటరు గణన ప్రక్రియను పూర్తి చేయాలి

## ఓటరు గణన కార్యక్రమంలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలి.

### :: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూలై 01 07 2026 బుధవారం** కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే పూర్తి కార్యాచరణ ప్రణాళికను అందించిందని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రతి దశను నిర్దేశిత సమయపట్టిక ప్రకారం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఓటరు గణన ఫారాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని,ఈ కార్యక్రమాన్ని కేవలం బూత్ స్థాయి అధికారులు మాత్రమే ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తారని, రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఫారాల పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, తిరిగి స్వీకరణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ సక్రమంగా జరుగుతుందా లేదా అని పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై పరస్పర విశ్వాసం పెంపొందించేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సమావేశాల్లో వచ్చిన సూచనలు, అభ్యంతరాలను నమోదు చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రత్యేక సవరణ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జూన్ 24 వరకు సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ పూర్తయ్యాయని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను జూలై 24లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, సవరణల దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి,ఆర్‌డీఓ కృష్ణవేణి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషీల్ వంశీ, ఏఈఆర్ఓ తహసిల్దార్ విజయ భాస్కర్,ఎన్నికల సిబ్బంది,వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలో డమ్మీ అభ్యర్థితో పరీక్ష రాయించిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై01 ప్రజాబలం:**పదో తరగతి పబ్లిక్ పరీక్షలో అసలు అభ్యర్థికి బదులుగా మరొకరితో పరీక్ష రాయించిన కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి మంగళవారం తీర్పు వెలువరించారు.కేసు వివరాల ప్రకారం, 2019 నవంబర్ 4న నిర్వహించిన పదో తరగతి సోషల్ స్టడీస్ పబ్లిక్ పరీక్ష సందర్భంగా కొత్తగూడెంలోని లిటిల్ బర్డ్స్ పాఠశాలలో నిర్వహించిన తనిఖీల్లో, అసలు అభ్యర్థి తెల్లం అనిల్ స్థానంలో పూనెం సందీప్ పరీక్ష రాస్తున్నట్లు స్క్వాడ్ అధికారులు గుర్తించారు. హాల్ టికెట్‌ను పరిశీలించి అక్రమం జరిగినట్లు నిర్ధారించిన అనంతరం, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కుసుమ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు అప్పటి కొత్తగూడెం టౌన్ ఎస్సై పి. రామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం సేకరించిన ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, పత్రాలను పరిశీలించిన కోర్టు నిందితులపై అభియోగాలు రుజువయ్యాయని నిర్ధారించింది.దీంతో, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీసెస్ అండ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం, 1997లోని సెక్షన్ 8 కింద మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా, అలాగే సెక్షన్ 419 ఐపీసీ కింద ఒక సంవత్సరం జైలు శిక్ష విధించింది. ఈ రెండు శిక్షలను ఏకకాలంలో అనుభవించాలని కోర్టు తన తీర్పులో పేర్కొంది.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నార్సింగ్ అనిల్ కుమార్ వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి. రాఘవయ్య (కోర్టు డ్యూటీ ఆఫీసర్), డి. కామేశ్వరరావు సమన్వయం అందించారు.

# ఓటమితో నిరాశ చెందొద్దు.. ప్రజాసేవలో ముందుండాలి: ఎమ్మెల్యే మాణిక్‌రావు



**జహీరాబాద్, జూలై 1 ప్రజా బలం ప్రతినిధి:** ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజాసేవే రాజకీయ నాయకుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని జహీరాబాద్ ఎమ్మెల్యే శ్రీ కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఇటీవల జరిగిన జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన మహ్మద్ అలీని బుధవారం ఆయన నివాసంలో కలిసి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమి అంతిమం కాదని, భవిష్యత్ విజయాలకు అది ఒక మెట్టుగా భావించాలని సూచించారు. ప్రజలపై ప్రేమాభిమానంతో, సేవా దృక్పథంతో పనిచేసే నాయకులకు ప్రజలు తప్పకుండా ఆదరణ చూపుతారని అన్నారు. ప్రజాక్షేత్రంలో నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో పనిచేయాలని మహ్మద్ అలీకి సూచించారు.

పార్టీ కోసం ఆయన చేసిన కృషిని ఎమ్మెల్యే అభినందిస్తూ, రాజకీయ భవిష్యత్తుకు తమ పూర్తి సహకారం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లో పనిచేస్తూ రాబోయే రోజుల్లో మరింత మంచి విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ బలోపేతానికి అందరూ కృషి చేయాలి




**జహీరాబాద్, జూలై 1 ప్రజాబలం ప్రతినిధి:** సహకార వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు జరా సంఘం మండలం ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రైతులు, సభ్యుల కోసం అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు, ఎరువులు, విత్తనాలు, ఇతర సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సభ్యుల భాగస్వామ్యంతోనే సహకార సంఘాలు మరింత బలోపేతం అవుతాయని, రైతు సంక్షేమమే సహకార వ్యవస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు.సహకార శాఖ అధికారులు రైతులకు సభ్యత్వం, రుణాల సక్రమ వినియోగం, పొదుపు అలవాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సహకార సంఘాల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చి, సహకార సంఘాల అభివృద్ధికి ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎం. శివకుమార్, వైస్ చైర్మన్ కాంతమ్మ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి. వినయ్ కుమార్, పోముసింగ్, సహకార శాఖ అధికారులు కిరణ్మయి, శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు, బ్రాంచ్ మేనేజర్ రాజు, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, రైతులు, సొసైటీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన లక్ష్మణ్ బాబు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 01** ఏటూరునాగారం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన పలువురు మృతుల కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలిసి, వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా తీవ్ర దుఃఖంలో ఉన్న ఆయా కుటుంబాలకు ఆయన తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పారు

మరణించిన వావిలాల గౌరమ్మ మరియు కునారపు పుల్లమ్మ మరియు దేగ నరేంద్ర గార్ల నివాసాలకు లక్ష్మణ్ బాబు నేరుగా వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ఆత్మీయులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. అధైర్యపడకుండా ఉండాలని, భవిష్యత్తులోనూ వీరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ బాబు గారి వెంట స్థానిక ప్రముఖులు, గ్రామ పెద్దలు మరియు బీఆర్ఎస్ నాయకులు యువకులు పాల్గొన్నారు


# రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు శ్రీకారం



**జహీరాబాద్, జూలై 1 ప్రజా బలం ప్రతినిధి:** జహీరాబాద్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ కొనింటి మాణిక్‌రావు అన్నారు. మొగుడంపల్లి మండలంలోని విట్టు నాయక్ తండాలో రూ.5 లక్షలు, జాడిమల్కాపూర్ గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్ల పనులకు బుధవారం భూమిపూజ చేసి ఆయన నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మొగుడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, మాజీ సర్పంచ్‌లు ఈశ్వర్ రెడ్డి, గోపాల్, యువ నాయకుడు సంజు పవార్ పాల్గొన్నారు. విట్టు నాయక్ తండాలో సర్పంచ్ చంద జాదవ్, వార్డు సభ్యులు తుకారం, రాజు, వినోద్ రాథోడ్, చావాన్ పరశురాం, ధర్మం కేతావత్, తుకారం చావాన్, చావాన్ నరేష్ నాయక్, సంతోష్, వినోద్, రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. జాడిమల్కాపూర్ గ్రామంలో సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ ఏజాస్ పటేల్, నాయకులు వెంకట్ రెడ్డి, భరత్ రెడ్డి, బాగన్న, శ్రీనివాస్, వార్డు సభ్యులు రాములు, రుక్మిణితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మర్పల్లిరెండవ సారి కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షునిగా ఎన్నిక అయిన తుమ్మల సురేష్ యాదవ్




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 1 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి మళ్లీ తుమ్మల సురేష్ ఎన్నిక కావడం పట్ల మండల స్థాయి నాయకులు వారు చేస్తున్న సేవలను బట్టి వారు కేటాయిస్తున్న సమయమును బట్టి వారికి ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తపరిచారు ప్రజాసేవలో వారు ముందుంటారు ప్రజా సమస్యలు తీర్చే విషయంలో ముందు నిలబడి సహాయ సహకారాలు అందిస్తారు కాబట్టి రెండోసారి మరల మర్పల్లి మండల ప్రెసిడెంట్ గా ఉండటానికి అందరూ ఏకీభవించి సంతోషం వ్యక్తపరిచినట్లు తెలిపారు

## బి.ఆర్.ఎస్ నాయకుల పుట్టిన రోజు వేడుకలు






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 జూలై 2026**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ, నెక్నంపుర్ సీనియర్ నాయకులు సితారామ్ ధూళిపాల మరియు కుంభగల్ల ధనరాజుల పుట్టిన రోజు వేడుకల సందర్భంగా బుధవారం రోజున గుళ్లలో పూజలతో మొదలుకొని ఓల్డ్ ఏజి హోంలలో, పురవీధి కూడళ్లలో అన్నప్రసాద వితరణలతో ఊరంతా సందడిగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, థి సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు, స్థానిక అభిమానులు అందరూ కలిసి కట్టుగా పండుగ వాతావరణంగా తలపిస్తో ఘనంగా జరుపుకోవడం జరిగినది.

# అందరికీ వేద విద్యే లక్ష్యం

# 33 మంది విద్యార్థులకు లింగదీక్షలు



**జహీరాబాద్, జులై 1 ప్రజాబలం ప్రతినిధి :** భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణతో పాటు వేద విద్యను అందరికీ చేరవేయడమే తమ ఆశయమని బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ అన్నారు. బుధవారం దత్తగిరి మహారాజ్ వేద పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 33 మంది విద్యార్థులకు లింగదీక్షలు నిర్వహించి వేద విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో భారతీయ విలువలు, ధార్మిక చింతన పెంపొందించేందుకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి, మహామండలేశ్వరులు సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ ఆధ్వర్యంలో వేద పాఠశాల విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు. వేదాంతంలో పీహెచ్‌డీ పూర్తి చేసి అన్ని వర్గాల విద్యార్థులకు వేద విద్యను అందించేందుకు ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.అంతకుముందు ఆశ్రమంలో లక్ష జపయజ్ఞం నిర్వహించారు. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరయ్యారు. రాజయోగ పీఠాధిపతి రాచయ్య స్వామి, నందిని గిరి మాత, ఆనంద గిరి, శివశక్తి, అనిత, శ్రీపాద్ స్వామి, చింటూ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం

### నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అన్ని దశలు పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాం

### :: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 01 07. 2026 కలెక్టరేట్** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, నిర్దేశించిన కాలపట్టిక ప్రకారం ప్రతి దశను సమయానుకూలంగా పూర్తి చేయడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 15 నుంచి జూన్ 24 వరకు సన్నాహక చర్యలు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు, అవసరమైన ముద్రణ పనులు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

రెండో దశలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు గణన ఫారాలు పంపిణీ చేస్తూ వివరాల సేకరణ ప్రక్రియను చేపడుతున్నారని పేర్కొన్నారు.


జిల్లాలో మొత్తం 2 లక్షల 36 వేల 970 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు దాదాపు 96 శాతం గణన ఫారాల పంపిణీ పూర్తి అయిందని, ప్రస్తుతం ఓటర్లు ఫారాలను నింపడంతో పాటు వాటి సేకరణ ప్రక్రియ కూడా కొనసాగుతోందని తెలిపారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక సవరణ కార్యక్రమంలోని ప్రతి దశలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమ పురోగతిపై వివరాలు తెలియజేస్తున్నామని చెప్పారు. సమావేశాల నివేదికలను సక్రమంగా నమోదు చేస్తూ ఈ ప్రక్రియ కార్యక్రమం పూర్తయ్యే వరకు నిరంతరంగా కొనసాగుతుందని వెల్లడించారు.

జూలై 24 లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేసి, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ కొనసాగించి, సెప్టెంబర్ 28 లోపు వాటి పరిష్కారం పూర్తి చేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

ప్రజలు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో కోరారు.

## రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ ను సన్మానించిన మండల ప్రెసిడెంట్ సురేష్ యాదవ్ బ్రదర్స్




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 1 (ప్రజాబలం)** మర్పల్లి మండలంవికారాబాద్ జిల్లా: మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండోసారి ఏకగ్రీవంగా నియమితులైన తుమ్మల సురేష్ యాదవ్ బ్రదర్స్ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ ను ఘనంగా సన్మానించడం జరిగిందనితెలిపారు రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ స్నేహశీలి తోటి వారికి సహాయం చేసే గొప్ప మనసున్న అన్న మన రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ అని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు అన్న ఇలాగే ప్రజాసేవలో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ అందరికీ మార్గదర్శకులుగా ఉండి మన జిల్లాను మన మండలాన్ని అభివృద్ధి లో వారు సహాయ సహకారాలు అందించాలని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు

## మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ 2వ సారి అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ కు శుభాకాంక్షలు

## పంచలింగాల్ ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్



**నియోజకవర్గ ప్రతినిధి జూలై 1 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా నియమితులైన తుమ్మల సురేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన పంచలింగాల్ ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్ మరిపల్లి మండల అధ్యక్షులుగా వారు చేసిన సేవలు వారు ఇచ్చిన సమయం ప్రశంసనీయమని వారికి రెండోసారి అవకాశం పెద్దలు కల్పించడం పట్ల మర్పల్లి మండల నాయకులు సంతోషం వ్యక్తపరిచారు అదే విధంగా పంచలింగల్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరఫున అన్నగారికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియపరుస్తున్నానని పంచలింగల్ ఉప సర్పంచ్ ముత్యాల ఆంజనేయులు గౌడ్ తెలిపారు

## తెలంగాణ సీఎం ఏపీకి తొత్తు కావొచ్చు..ప్రజలు కాదు: కవిత

హైదరాబాద్  తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీకి తొత్తుగా మారొచ్చేమో కానీ, తెలంగాణ ప్రజలు మాత్రం కాదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. పొలిటికల్ విమర్శలు చేసినందుకు తెలంగాణ జర్నలిస్ట్ కెవి. రెడ్డిని ఎపి పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆమె స్పందించారు. ఏపీ పోలీసులకు టిజి పోలీసులు సహకరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. అతడిని లాక్కెళ్తుంటే భార్య, పిల్లలు ఏడుస్తున్న వీడియో హృదయవిదారకంగా ఉందని అన్నారు. తెలంగాణావాదాన్ని వేర్పాటువాదమనే సినీనటుల విషయంలో పోలీసులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు.

# పరీక్షల పేరుతో రక్తం పీల్చి పిప్పి చేస్తున్నారు

## వ్యాధిని నిర్ధారణ కేంద్రాల నిలువ ధోపిడి
## సిండికేట్ గా మారిన ల్యాబ్ యజమానులు
## వైద్యులు,పిఆర్ఎంపీలు,ఆర్ఎంపీల రెఫరెన్స్
## కన్నెత్తి చూడని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు









**చంద్రుగొండ జులై 1 ప్రజాబలం ప్రతినిధి:–** జిల్లాలోని రోగులను రక్తం పీల్చి పిప్పి చేస్తున్నారు. వైద్య పరీక్షలకు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహవాలు అంతా సిండికేట్ గా మారి మేమింతే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వైద్యులు, పిఆర్ఎంపీలు, ఆర్ఎంపీల కు భారీ మొత్తంలో కమిషన్ ఆశ చూపడంతో వారు అవసరం లేని పరీక్షలు కూడా చేయించుకోవాల్సి వస్తుందని రోగులకు సూచించి సదరు ల్యాబ్ లకు పంపుతున్నారు. అక్కడికి వెళ్లిన వారిని నిర్వాహకులు పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇక కార్పొరేట్ వైద్యశాలలో అయితే సరే సరి. దీంతో రోగం బారిన పడినవారు వ్యాధి నిర్ధారణ పరీక్షలో భారం తలుచుకుని భయపడిపోతున్నారు. జరుగుతున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యులను సంప్రదించడం... వెనువెంటనే రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేయించడం తప్పనిసరిగా మారుతోంది. దీనిని ఆసరాగా చేసుకొని జిల్లా వ్యాప్తంగా ల్యాబ్ లు ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. జిల్లాలో సుమారు చిన్నా, పెద్ద ప్రైవేటు ఆసుపత్రులు వందల సంఖ్యలో ఉన్నాయి, కొన్ని ఆ సుపత్రులకు అనుబందంగా ల్యాబ్లు నిర్వహిస్తుండగా, మరికొన్నింటిని సొంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. అధిక శాతం ల్యాబ్లలో వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన నియమావళిని పాటించిన దాఖలాలు ఉండడం లేదు. అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ ల్యాబ్ ల నిర్వాహకుల అక్రమాలు ఆగడం లేదు. దీంతో ప్రతీ నిత్యం రోగులు రూ. వేలల్లో ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరుతో వ్యాపారం జరుగుతోంది. సాధారణ జ్వరం బారిన పడి ఏ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లినా, అస్వస్థతకు గురై డాక్టర్ ను సంప్రదించినా ముందుగా వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు (డయాగ్నోస్టిక్ సెంటర్లు) పంపించడం ఆనవాయితీగా మారింది. దీనిని ఆసరా చేసుకుని ఆయా సెంటర్ల నిర్వాహకులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో వీరి దోపిడీ మరింత ఎక్కువైంది.

**కొన్నింటికే అనుమతి**

రక్తపరీక్షల ల్యాబ్లు, సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్.. ఇలా వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు (డయాగ్నోస్టిక్ సెంటర్లు) ఖమ్మం, కొత్తగూడెం జిల్లా లోనే 100 నుంచి 150 పైన నడుస్తున్నాయి. మొత్తం సెంటర్లలో కొన్నింటికి మాత్రమే అనుమతులు ఉన్నాయి. వాటితోపాటు ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో దానికి అనుసంధానంగా ల్యాబ్ ఉంది. బయట డయోగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులంతా సిండికేట్గా మారి ఒకేరకమైన ఫీజులు వసూలు చేస్తుండగా ప్రైవేటు ఆసుపత్రులకు అనుసంధానంగా ఉన్న ల్యాబ్లలో మాత్రం నోరెళ్లబెట్టాల్సి వస్తోంది. వారు చెప్పిందే ఫీజు, వారు ఇచ్చిందే రిపోర్టు అవుతోంది. దీంతో ప్రజలు తనకు వచ్చిన రోగం కంటే అక్కడ పరీక్షలకు అయ్యే ఖర్చులను తలుచుకుని మరింత ఆందోళన చెందుతున్నారు.

**అమలు కాని నిబంధనలు**

జిల్లాలోని అనేక ల్యాబ్లలో ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. చిన్నపాటి ల్యాబ్ ఏర్పాటు చేయాలన్నా కనీసం ఎంబీబీఎస్ అర్హత గల వైద్యుడి పర్యవేక్షణ ఉండాలి. పెద్ద పెద్దస్థాయి వ్యాధి నిర్ధారణ కేంద్రాల్లో అయితే పెథాలజిస్ట్, రేడియాలజిస్ట్, మైక్రో బయాలాజిస్ట్ తదితర అర్హత కలిగిన వారు ఉండాలి. వీరికి సహాయకులుగా ల్యాబ్ టెక్నీషియన్లు వ్యవహరిస్తారు. డిప్లమో, డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వారిని సిబ్బందిగా నియమించాలి. కానీ అనేక డయోగ్నస్టిక్ సెంటర్లలో ఈ నిబంధనలు పాటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న ల్యాబ్లలో అయితే అక్కడి వైద్యుడి పేరుతో ఇతర వ్యక్తులు నడుపుతున్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తులు ల్యాబ్లు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**వైద్యులకు భారీగా కమీషన్లు**

జిల్లాలో పలువురు వైద్యులు, ఆర్ఎంపీలు, పీఎంపీలతో వ్యాధి నిర్ధారణ కేంద్రాల నిర్వాహకులు లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. భారీ మొత్తంలో కమీషన్లు ఆశ చూపుతున్నారు. కొందరు పరీక్షలకు వసూలు చేస్తున్న మొత్తంలో 30శాతం నుంచి 50శాతం వరకూ కమీషన్ చెల్లిస్తున్నారు. దీంతో వైద్యులు రోగులకు అవసరం లేని పరీక్షలు కూడా రాస్తున్నారు. ల్యాబ్ల నిర్వాహకులు భారీ మొత్తంలో గుంజుతున్నారు. మరోవైపు కొన్ని డయోగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులు ప్యాకేజీల పేరుతో రోగులను మభ్యపెట్టి సాధారణ రక్తపరీక్షలకు కూడా వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాల్సిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. వారికి కూడా మామూళ్లు ముడుతుండటంతో మొక్కుబడి తనిఖీలు నిర్వహించి మమ అనిపిస్తున్నారన్న ఆరోణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ల్యాబ్ ల దోపిడీపై దృష్టిసారించి రోగులకు ఆసరాగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు.

# వి బి జి రాంజీ ని రద్దుచేసి ఏదావిదిగా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి సిఐటియు




**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 01** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు సంయుక్త దేశవ్యాప్త పిలుపులో భాగంగా మూడు సంఘాల ఆధ్వర్యంలో రామన్నగూడెం. ముళ్లకట్ట. రొయ్యూరు. శంకరాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిరసనలు తెలియజేశారు. గ్రామీణ కార్మికులు. పేద రైతులు. మహిళలు. దళితులు. ఆదివాసీలు. ఇతర బలహీన వర్గాల ప్రజలు ఉపాధి భద్రత ఆదాయం మద్దతును అందించే అత్యంత ముఖ్యమైనదని ధర్నాలో ముఖ్య అతిథిగాపాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి దావూద్. టి ఎల్ రవి. తోలెం కృష్ణయ్యలు మాట్లాడుతూ.




ఉపాధి హామీ వ్యవస్థను బలహీనపరిచే. నీరుగార్చే. లేదా రద్దు చేసే ఏ ప్రయత్నం అయినా లక్షలాది గ్రామీణ కుటుంబాల జీవనోపాధిపైన మొత్తం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పైన తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది. దశాబ్దాల పోరాటం ద్వారా కార్మికులు సాధించుకున్న చట్టబద్ధమైన ఉపాధి హామీ నుండి ప్రతి పాదిత ఎన్ఆర్ఈజీఎస్ స్థానంలో కొత్త పథకాన్ని తీసుకురావడం పేదల పట్ల బిజెపి సవతి తల్లి ప్రేమ చూపడమే అవుతుందని దావూద్ ఆవేదన వ్యక్తం చేశారు. తగిన బడ్జెట్ కేటాయింపులు. సకాలంలో వేతనాల చెల్లింపులు. పని అవకాశాల విస్తరణ ఆంక్షలను తొలగించడం ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ ను బలోపేతం చేయడం బదులు గా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతూ వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతను చేస్తుందని ప్రభుత్వాన్ని దుయ్య పట్టారు.

అందువల్ల వ్యవసాయ కార్మికులు ఇతర ప్రజాస్వామ్య సంస్థలతో కలిసి ఈరోజు నిరసనలు తెలిపారని మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక. కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటించడానికి గ్రామీణ భారత హక్కులను దేశ హక్కులను. జీవనోపాదులను కాపాడుకోవడానికి రైతులు. వ్యవసాయ కార్మికులు. రైతులు. కార్మికులు ఐక్యతతో పోరాటం చేయవలసిన పరిస్థితి ఆసన్నమైందని దావూద్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో 50 సిఐటియు సభ్యులు పాల్గొన్నారు. బండారి నరసింహులు. రాఘవేంద్ర. వావిలాల చిన్న రామయ్య. సత్యం .చింటు. సూర్య.
గారభద్రమ్మ .కోకిల రవి. బొల్లె అనసూయ. గారభద్రమ్మ గారమల్లక్క బాట లక్ష్మీదేవి. తదితరులు పాల్గొన్నారు.

# హోతి(కె) డబుల్ బెడ్‌రూం కాలనీలో సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం



**జహీరాబాద్, జూలై 1 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని హోతి(కె) డబుల్ బెడ్‌రూం కాలనీలో నివసిస్తున్న ప్రజలు తాగునీరు, విద్యుత్, వీధి దీపాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు.బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ, కాలనీలో బోర్లలో నీరు ఉన్నప్పటికీ మోటార్లు ఏర్పాటు చేయకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అలాగే వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమస్యలపై పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆరోపించారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తిరుపతి, ముత్తాబీర్, బక్కన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైద్యులకు శాలువలతో ఘన సన్మానం...




జులై 1 వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని నాగర్కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో దివ్యాంగుల పరిరక్షణ సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి, ఆసుపత్రి ఇతర విభాగాల వైద్యులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. నేటి సమాజంలో వైద్యులు ప్రాణాలు కాపాడే వారే కలియుగంలో దేవునితో సమానమని జిల్లా అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి,ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఉమాకాంత్,డాక్టర్ వాణి పద్మశ్రీ,డాక్టర్ సౌమ్య, డాక్టర్ రవిశంకర్, దివ్యాంగుల పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి మోల్గర పరశురాములు, సభ్యులు అశోక్, మంతటి శేఖర్,రాములు, యాదయ్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com